# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ 08.04.2025 | 24 క్యారెట్లు 89,789.00 | కిలో వెండి 1,07,678.00 | 40 ℃ | సంపుటి:3 | సంచిక:167

www.vishalabharati.com


## రాష్ట్రంలో మళ్లీ భగభగలు

- క్రమేపీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- నాలుగు డిగ్రీల మేర పెరిగే ఛాన్స్
- పలు జిల్లాల్లో ఈదురు గాలులతో వానలు
- ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ



విశాలభారతి, స్టేట్ బ్యూరో: రాష్ట్రంలో మళ్లీ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మొన్న కురిసిన ఆకాల వర్షంతో ఉష్ణోగ్రతలు తగ్గగా మళ్లీ పెరుగుతున్నాయి. ఎండ తీవ్రతతో పాటు ఉక్కపోత సైతం మొదలైంది. వచ్చే మూడు రోజులు పాటు ఎండల తీవ్రత మరింత పెరగనున్నాయని సోమవారం వాతావరణశాఖ అధికారులు తెలిపారు. పలు ఉత్తర జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అత్యధికంగా

..మిగతా 2 లో

## 20 లక్షల కోట్లు గోవింద

“ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ట్రేడ్ వార్ మార్కెట్లను కుదిపేసింది. ఆర్థిక మాంద్యం భయాలు మార్కెట్లను వెంటాడాయి. మొత్తంగా సోమవారం బ్లాక్ మండేగా మారింది. ఒక్కరోజులోనే పెట్టుబడిదారుల రూ.45 లక్షల కోట్లు ఆవిరయ్యాయి. ట్రంప్ సుంకాల మోత మోగిస్తే.. చైనా సైతం ‘ఢీ’ అంటూ టారిఫ్ సమరంలోకి దూకడంతో ఈ ట్రేడ్‌వార్ భయాలు మరింత తీవ్రమయ్యాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధిపై ఆందోళనలు, మాంద్యం పరిస్థితులు తలెత్తొచ్చన్న అంచనాల నేపథ్యంలో ప్రపంచ స్టాక్ మార్కెట్లలో సునామీలాంటి వాతావరణం నెలకొంది. మన మార్కెట్లూ ఆ సునామీలో కొట్టుకుపోయాయి.

- ఇన్వెస్టర్లకు బ్లాక్ మండే
- కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు
- ఒక్కరోజే లక్షల కోట్లు ఆవిరి
- ట్రంప్ ట్రేడ్‌వార్‌తో రెసెషన్ భయాలు
- మరింత ముంచిన చైనా రివేంజ్ సుంకాలు
- చైనా, జపాన్, ఇండియా సహ అమెరికాలోనూ హాహాకారాలు
- కరోనా తర్వాత భారీగా పడిపోయిన సెన్సెక్స్, నిఫ్టీ
- పది సెకండ్లలో భారతీయుల సంపద రూ.20 లక్షల కోట్లు గాయబ్

విశాలభారతి, స్టేట్ బ్యూరో: ఈ బ్లడ్‌బాత్‌లో రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వంటి ప్రధాన షేర్లు నష్టపోగా కుబేరుల సంపద భారీగా ఆవిరైపోయింది. మెటల్ షేర్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఉదయం మార్కెట్ల ప్రారంభంలో ఓ దశలో 4 వేల పాయింట్ల నష్టాన్ని చవిచూసిన సెన్సెక్స్ కాస్త కోలుకుని 2,226 పాయింట్ల నష్టానికి పరిమితమైంది. నిఫ్టీ 742 పాయింట్ల నష్టంతో 22,150 ఎగువన ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం 71,449.94 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 75,364.69) దాదాపు 4వేల పాయింట్ల నష్టంతో సెన్సెక్స్ ప్రారంభమైంది. ఇంట్రాడేలో 71,425.01 వద్ద కనిష్ఠాన్ని తాకింది. రోజంతా నష్టాల్లోనే కదలాడిన సూచీ ట్రేడింగ్ చివర్లో కాస్త కోలుకుంది. చివరికి 2226.79 పాయింట్ల నష్టంతో 73,137.90 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 21,743.65 కనిష్ఠాన్ని తాకి చివరికి 742.85 పాయింట్ల నష్టంతో



22,161.60 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.85గా ఉంది. ఐరోపా, జపాన్, తైవాన్, కొరియా, చైనా స్టాక్‌మార్కెట్ల సూచీలు 14% వరకు పతనమయ్యాయి. పాకిస్థాన్ సూచీలు 8600 పాయింట్లు కోల్పోవడంతో,

..మిగతా 2 లో



## అంగరంగ వైభవంగా రామయ్య పట్టాభిషేకం

- శ్రీరాముడికి రాజ ఆభరణాల అలంకరణ
- పట్టు వస్త్రాలు సమర్పించిన గవర్నర్
- కన్నులపండుగగా జరిగిన రథోత్సవం

విశాలభారతి, స్టేట్ బ్యూరో: దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్నభద్రాచలంలో సోమవారం శ్రీ రామ మహా పట్టాభిషేకం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హాజరయ్యారు. సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి 12.30 గంటల వరకు పట్టాభిషేక క్రతువు జరిగింది. కల్యాణం అనంతరం ఒక్క రామయ్యకు మాత్రమే

..మిగతా 2 లో

## వంటగ్యాస్‌పై రూ.50 పెంపు

### హైదరాబాద్‌లో రూ.905కి చేరిన ధర


- నేటి నుంచి అమల్లోకి వస్తుందని వెల్లడి
- పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూ.2 పెరిగిన ఎక్సైజ్ డ్యూటీ
- పెట్రో భారం కంపెనీలే భరిస్తాయన్న కేంద్రం



*సామాన్యుడికి గ్యాస్ సిలిండర్ మళ్లీ బరువెక్కింది. సోమవారం వంటగ్యాస్ సిలిండర్‌పై కేంద్ర ప్రభుత్వం అదనంగా రూ.50 బాదింది. దేశ వ్యాప్తంగా వంట గ్యాస్ సిలిండర్ ధరలను కేంద్ర ప్రభుత్వం సోమవారం పెంచింది. “ గృహావసరాలకు వినియోగించే 14.2 కిలోల ఎల్పీజీ గ్యాస్ సిలిండర్‌పై రూ.50 చొప్పన పెంచుతున్నట్లు కేంద్ర పెట్రోలియం, సహాయ వాయువుల శాఖమంత్రి హర్దీప్‌సింగ్ పురీ వెల్లడించారు.*

విశాలభారతి, స్టేట్ బ్యూరో: ఈ ధరల పెంపు ఉజ్వల పథకం లబ్ధిదారులకు సైతం వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. తాజా పెంపుతో సాధారణ వినియోగదారులు, ఉజ్వల పథకం లబ్ధిదారులు ఇప్పుడు ఒక్కో సిలిండర్‌పై చెల్లిస్తున్న దానిపై అదనంగా రూ.50 చెల్లించాల్సి ఉంటుంది. గత వారంలో హోటళ్లు, రెస్టారంట్లు సహా వాణిజ్య అవసరాల కోసం వినియోగించే వాణిజ్య సిలిండర్ గ్యాస్ ధరను కేంద్ర ప్రభుత్వం రూ.41 మేర తగ్గించిన విషయం తెలిసిందే. రాష్ట్రాలను బట్టి ఈ తగ్గింపులో మార్పు ఉంటుంది. హైదరాబాద్‌లో సిలిండర్ ధర రూ.855 నుంచి

..మిగతా 2 లో



## సౌదీ అరేబియా వీసాలు బంద్

- 14 దేశాలకు నిలిపివేస్తున్నట్లు ప్రకటన
- జాబితాలో ఇండియా, పాకిస్థాన్
- గత హజ్ సందర్భంగా 1,200కు పైగా మృతి
- రిజిస్టర్ కాని యాత్రికుల వల్ల తీవ్ర రద్దీ

2 లో

## స్టూడెంట్స్‌పై కేసుల ఉపసంహరణ

- 'హెచ్‌సీయూ' వివాదంలో కీలక డెసిషన్
- యూనివర్సిటీ క్యాంపస్ నుంచి పోలీసు బలగాలు వెనక్కు
- డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు
- సంఘాల ప్రతినిధులతో చర్చల అనంతరం మంత్రుల కమిటీ నిర్ణయం
- సామరస్య పూర్వకంగా పరిష్కారానికి చర్యలు




విశాలభారతి, స్టేట్ బ్యూరో: కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల వివాదంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ

..మిగతా 2 లో



## ఆర్టీసీలో సమ్మె సైరన్

- మే 6 అర్ధరాత్రి నుంచి బస్సులు బంద్
- టీజీఆర్టీసీ కార్మిక ఐకాస నేతల వెల్లడి
- ఎండీ సజ్జనార్‌కు యూనియన్ల నోటీసు

..మిగతా 2 లో

## ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలి

- అంకితభావంతో పనిచేయాలి
- నేరాల నియంత్రణలో విజబుల్ పోలీసింగ్ కీలక పాత్ర
- మహిళలు, చిన్నారుల రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు
- పోలీసులకు డీజీపీ జితేందర్ సూచనలు



విశాలభారతి, స్టేట్ బ్యూరో: ప్రజల నమ్మకాన్ని గెలుచుకునే దిశగా పోలీసులు కృషి చేయాలని డీజీపీ జితేందర్ సూచించారు. దీని కోసం అంకితభావం, నిజాయితీతో విధులు నిర్వర్తించాలని చెప్పారు. డీజీపీ కార్యాలయంలో క్రైం రివ్యూ మీటింగ్ లో ఆయన

..మిగతా 2 లో



2 లో

## ముంబై వరుస ఓటములు

- 1ఉత్కంఠ పోరులో గెలిచిన ఆర్సీబీ
- హార్దిక్ భయపెట్టినా.. 12 పరుగుల తేడాతో విజయం

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
08.04.2025
హైదరాబాద్
epaper.vishalabharathi.com
www.vishalabharathi.com



# వంటగ్యాస్‌పై రూ.50 పెంపు

తరువాయి భాగం

రూ.905కి పెరిగింది. పంపిణీ కేంద్రాల నుంచి దూరాన్ని బట్టి రవాణా ఛార్జీలను పరిగణనలోనికి తీసుకుంటే పలు జిల్లా కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో ఇంకాస్త ఎక్కువ ధర పడుతోంది. ఉదాహరణకు నల్గొండలో సిలిండర్ ధర రూ.877 ఉండగా అది ఇప్పుడు రూ.927కి చేరింది.

మరోపక్క సోమవారం మధ్యాహ్నం పెట్రోల్, డీజిల్‌పై రూ.2 చొప్పున ఎక్సైజ్ డ్యూటీని కేంద్రం పెంచింది. ఈ పెంపుతో వినియోగదారులపై ప్రభావం పడబోదని స్పష్టం చేసింది. ఈ భారాన్ని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలే భరిస్తాయని పేర్కొంది. పెరిగిన ధరలు ఏప్రిల్ 8 నుంచి అమలులోకి వస్తాయని కేంద్రం నోటిఫికేషన్‌లో పేర్కొంది.

# 20 లక్షల కోట్లు గోవింద

తరువాయి భాగం

ట్రేడింగ్ కొద్దిసేపు నిలిపివేశారు. మళ్లీ కాస్త కోలుకుని, 3,000 పాయింట్ల నష్టాల్లో ముగిశాయి. అమెరికా మార్కెట్లు సోమవారం భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. 'చైనా మినహా ఇతర దేశాలపై సుంకాల విషయంలో 90 రోజుల విరామాన్ని ట్రంప్ పరిశీలిస్తున్నారనే' వార్తలతో అమెరికా సూచీలు మళ్లీ లాభాల్లోకి వచ్చాయి. టారిఫ్‌లకు విరామం వదంతే అని తేలడంతో మిశ్రమంగా కదలాడుతున్నాయి.



# అంగరంగ వైభవంగా రామయ్య పట్టాభిషేకం

తరువాయి భాగం

నిర్వహించే విలక్షణ ఉత్సవం మహాపట్టాభిషేకం. ఏటా శ్రీరామ నవమి మరుసటి రోజు జరిగే ఉత్సవాన్ని శ్రీరామ మహాపట్టాభిషేకంగా పేర్కొంటారు. ఇందులో భాగంగా శ్రీరాముడికి ఆభరణాలతో పాటు రాజదండం, రాజముద్రిక, ఛత్రం, శంఖు, చక్రాలు, కిరీటం ధరింపజేశారు. శ్రీరామ మహాపట్టాభిషేకానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పట్టు వస్త్రాలు సమర్పించారు. రాత్రి రథోత్సవం జరిగింది. రామయ్య పట్టాభిషేకానికి భద్రాచలం దేవస్థానం అన్ని ఏర్పాట్లు పక్కాగా చేసింది. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా రాములవారి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ కల్యాణం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సతీసమేతంగా హాజరై పట్టువస్త్రాలు సమర్పించారు.

# ఆర్టీసీలో సమ్మె సైరన్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఆర్టీసీ ఉద్యోగులకు సోమవారం వరకు ఏప్రిల్ నెల జీతాలు పడలేదని ఆర్టీసీ జేఏసీ స్పష్టం చేసింది. తమ డిమాండ్ల సాధన కోసం మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసి జేఏసీ పేర్కొంది. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళతామని తెలిపింది. ఆర్టీసీపై కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే నెరవేర్చాలి డిమాండ్ చేసింది. అంతకు ముందు ఆర్టీసీ యాజమాన్యానికి టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు అందజేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌లో సోమవారం సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌తోపాటు లేబర్ కమిషనర్‌ను కలిసి ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ నోటీసులు అందజేశారు.ఆర్టీసీతో కార్మిక సంఘాల చర్చలు విఫలం కావడం వల్లే మే 7వ తేదీ నుంచి సమ్మెకు పిలుపునిచ్చామని నేతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ లాభాల బాటలో ఉందని చెబుతూ ఇప్పటి వరకు పీఆర్సీల ఊసే ప్రభుత్వం ఎత్తడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు ఇప్పటి వరకు వేతనాలు సైతం చెల్లించలేదని వాపోయారు. అటు పీఆర్సీ లేదు.. ఇటు జీతాలు లేవని ఆర్టీసీ జేఏసీ నేతలు మండిపడ్డారు. ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నడిపించాలని సంస్థ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే 40 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆర్టీసీ జేఏసీ నేతలు గుర్తు చేశారు. ఈ సమ్మె వ్యవహారంపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు ఇప్పటికే రెండు సార్లు వినతి పత్రం సమర్పించినా.. వారి నుంచి కనీస స్పందన సైతం లేదని వారు తెలిపారు. ఇక లేబర్ జాయింట్ కమిషనర్ అయితే ఎలక్షన్ కోడ్ అంటూ తమ మాటను దాటవేశారని చెప్పారు. ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే దిశగా ఓ కార్యక్రమం అయితే చాప కింది నీరులా కొనసాగుతుందని విమర్శించారు. "గతంలో సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ యాజమాన్యం, ప్రభుత్వం, కార్మికశాఖ స్పందించలేదు. దీంతో మరోసారి కార్మికశాఖకు, ఆర్టీసీ ఎండీకి సమ్మె నోటీసు ఇచ్చాం. ఆర్టీసీలో యూనియన్ ఎన్నికలు నిర్వహించాలి. కొత్త బస్సులు కొనుగోలు చేయాలి. విద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన అంశాలన్నీ నెరవేర్చాలి. ఈ డిమాండ్లతో మే 6 అర్ధరాత్రి నుంచి అంటే మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నాం. విధిలేని పరిస్థితుల్లోనే సమ్మెకు వెళ్లాల్సి వస్తోంది" అని ఆర్టీసీ ఐకాస నేతలు వెంకన్న, థామస్‌రెడ్డి తెలిపారు.



# ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలి

తరువాయి భాగం



మాట్లాడారు. నేరాలను నియంత్రించటంలో విజిబుల్ పోలీసింగ్ కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. దీనిపై సిబ్బంది దృష్టి పెట్టాలని చెప్పారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఏర్పరుచుకోవాలన్నారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్వయం ఉపాధిపై మహిళలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఇక, నేరాల దర్యాప్తులో క్రైం, క్రిమినల్ ట్రాకింగ్ నెట్ వర్క్ అండ్ సిస్టమ్స్‌ను ఉపయోగించుకోవాలని చెప్పారు. ఎదురయ్యే ప్రతీ సవాల్ ను సమర్థవంతంగా ఎదుర్కోవాలన్నారు. ప్రతీ పోలీస్ బాధితుల పక్షానే ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ డీజీ శివధర్ రెడ్డి, సీఐడీ డీజీ శిఖా గోయల్ తోపాటు అదనపు డీజీలు, ఐజీలు పాల్గొన్నారు.

రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు విజిబుల్ పోలీసింగ్ పై ప్రజంటేషన్ ఇచ్చారు. రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆయా నేరాల్లో శిక్షలు పడేలా చూడటానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చెప్పారు. ఖమ్మం కమిషనర్ సునీల్ దత్, ఫోరెన్సిక్ డాక్టర్ డాక్టర్ కృపాకర్ సింగ్, ఏఎస్పీ శుభమ్, సీసీఎస్ డీసీపీ శ్వేతారెడ్డి, వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ లు వేర్వేరు అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో అదనపు డీజీలు మహేశ్ భగవత్, శ్రీనివాసరావు, అనిల్ కుమార్, సంజయ్ కుమార్ జైన్, స్వాతి లక్రాతోపాటు సైబరాబాద్ సీపీ అవినాష్‌మహంతి, ఐజీలు చంద్రశేఖర్ రెడ్డి, సత్యనారాయణ, యాంటీ నార్కొటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య పాల్గొన్నారు.




# స్టూడెంట్స్‌పై కేసుల ఉపసంహరణ

తరువాయి భాగం

టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్, కేబినెట్ సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసుల్లో ఇప్పటికే జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. కేసుల ఉపసంహరణలో ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ సూచన మేరకే ప్రభుత్వం విద్యార్థులపై కేసులను విత్‌డ్రా చేసుకునేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది. బలగాల ఉపసంహరణపై వీసీ అభిప్రాయం కోరుతూ లేఖ కూడా రాసినట్లు తెలిపారు. ఆదివారం హెచ్‌సీయూ విద్యార్థులు, అధ్యాపకులు, సివిల్ సొసైటీ ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించిన మీనాక్షి నటరాజన్.. సోమవారం మంత్రుల కమిటీ సభ్యులైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబులతో సమావేశమయ్యారు. సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి, అధ్యాపక సంఘం ప్రతినిధులు ప్రొఫెసర్ భూక్యానాయక్, ప్రొఫెసర్ సౌమ్య దేచమ్మ, ప్రొఫెసర్ శ్రీపర్ణదాస్, వివిధ సంఘాల ప్రతినిధులు సంధ్య, సజయ, విస్సా కిరణ్‌కుమార్, ఇమ్రాన్ సిద్దిఖీ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉన్నందున, భూముల నేపథ్యంపై కాకుండా.. విద్యార్థులతో నెలకొన్న వివాద పరిష్కారంపై మాత్రమే చర్చించాలని నిర్ణయించారు. పోలీసు భద్రత కావాలని వర్సిటీనే కోరినందున వీసీ అభిప్రాయం తెలుసుకుని బలగాల ఉపసంహరణకు చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు సమావేశం ముగిసిన వెంటనే ఉప ముఖ్యమంత్రి భట్టి . వీసీకి లేఖ రాశారు.



# ముంబై వరుస ఓటములు

- **ఉత్కంఠ పోరులో గెలిచిన ఆర్సీబీ**
- **హార్దిక్ భయపెట్టినా.. 12 పరుగుల తేడాతో విజయం**

విశాలభారతి, స్పోర్ట్స్ బ్యూరో:

ఐపీఎల్ 2025 లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరో విజయాన్ని తమ ఖాతాలో వేసుకుంది. వాంఖడే స్టేడియంలో సోమవారం (ఏప్రిల్ 7) ముంబై ఇండియన్స్‌పై 12 పరుగుల తేడాతో గెలిచి ఊపిరి పీల్చుకుంది. అత్యంత ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ మ్యాచ్ లో ఛేజింగ్ లో పాండ్య(15 బంతుల్లో 42: 3 ఫోర్లు, 4 సిక్సర్లు), తిలక్ వర్మ (29 బంతుల్లో 56:4 ఫోర్లు, 4 సిక్సర్లు) బయపెట్టినా.. కీలక సమయంలో బెంగళూరు వీరిద్దరినీ ఔట్ చేసి థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. మొదట బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 221 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఛేజింగ్ లో ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 209 పరుగులకు పరిమితమైంది.222 పరుగుల భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన ముంబై ఇన్నింగ్స్ ను ధాటిగా ఆరంభించింది. భువనేశ్వర్ తొలి ఓవర్ లోనే 13 పరుగులు రాబట్టింది. రెండో ఓవర్ రెండు, మూడు బంతులను రోహిత్ ఫోర్ కొట్టడంతో ముంబై స్కోర్ శరవేగంగా ముందుకు కదిలింది. యష్ దయాల్ ఇన్నింగ్స్ రెండో ఓవర్ నాలుగో బంతిని 137 కి.మీ వేగంతో విసిరిన అద్భుతమైన ఇన్ స్వింగర్‌కు రోహిత్ శర్మ క్లీన్ బౌల్డయ్యాడు. ఆ తర్వాత కాసేపటికే రికెల్ టన్ (17) ను హేజల్ వుడ్ ఎల్బీడబ్ల్యూ రూపంలో బోల్తా కొట్టించాడు. పవర్ ప్లే లో 54 పరుగులు చేసిన ముంబై కావాల్సిన పరుగులు చేయలేకపోయింది. క్రీజ్ లో ఉన్నంత సేపు ఇబ్బంది పడిన జాక్స్ 22 పరుగుల వద్ద కృనాల్ వేసిన బౌన్సర్ కు ఔటయ్యాడు. మరో ఎండ్ లో కెప్టెన్ సూర్య 28 పరుగులు చేయడానికి 26 బంతులు తీసుకొని ముంబైని కష్టాల్లోకి నెట్టాడు. దీంతో 12 ఓవర్లలో ముంబై నాలుగు వికెట్ల నష్టానికి 99 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ దశలో ముంబై చివరి 8 ఓవర్లలో 124 పరుగులు చేయాల్సిన దశలో ఓటమి ఖయామనుకున్నారు. కెప్టెన్ హార్దిక్ పాండ్య, తిలక్ వర్మ ఈ సమయంలో అసాధారణంగా పోరాడారు. ముఖ్యంగా పాండ్య తొలి బంతి నుంచే ఆర్సీబీ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. అతను ఎదుర్కొన్న తొలి 8 బంతులకు ఏకంగా 33 పరుగులు రాబట్టాడు. హార్దిక్ తో పాటు తిలక్ వర్మ బ్యాట్ ఝులిపించడంతో 12 నుంచి 16 ఓవర్ల మధ్యలో ఆర్సీబీ 71 పరుగులు పిండుకుంది. ఈ దశలో బెంగళూరు ఒత్తిడిలో పడింది. మ్యాచ్ ఆసక్తికరంగా సాగుతున్న సమయంలో తిలక్ వర్మ భువీ బౌలింగ్ లో బౌండరీ వద్ద క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. హార్దిక్ పాండ్య కూడా వెంటనే ఔట్ కావడంతో ముంబైకి ఓటమి తప్పలేదు. బెంగళూరు బౌలర్లలో కృనాల్ పాండ్య నాలుగు వికెట్లు పడగొట్టాడు. హేజల్ వుడ్, యాష్ దయాల్ తలో రెండు వికెట్లు తీసుకున్నారు. భువనేశ్వర్ కుమార్‌కు ఒక వికెట్ దక్కింది.అంతకముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బ్యాటింగ్ లో విజృంభించింది. కెప్టెన్ పటిదార్(32 బంతుల్లో 64:5 ఫోర్లు, 4 సిక్సర్లు) విధ్వంసకర ఇన్నింగ్స్ కు తోడు.. కోహ్లీ(42 బంతుల్లో 67:8 ఫోర్లు,2 సిక్సర్లు), జితేష్ శర్మ(19 బంతుల్లో 40:2 ఫోర్లు, 4 సిక్సర్లు) మెరుపులు మెరిపించడంతో బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 222 పరుగుల భారీ స్కోర్ చేసింది. విరాట్ కోహ్లీ (67) టాప్ స్కోరర్ గా నిలిచాడు. ముంబై బౌలర్లలో బోల్ట్, హార్దిక్ పాండ్య తలో రెండు వికెట్లు తీసుకున్నారు. విగ్నేష్ పుథూర్ కి ఒక వికెట్ దక్కింది.




# రాష్ట్రంలో మళ్లీ భగభగలు

తరువాయి భాగం

ఆదిలాబాద్లో 41 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదుకాగా, హైదరాబాదులో 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. సోమవారం ఆదిలాబాద్,భద్రాద్రి కొత్తగూడెం , జగిత్యాల్,జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్ ఖమ్మం కొమరం భీం, మంచిర్యాల ములుగు, నిర్మల్ నిజామాబాదు పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో 40 నుంచి 41 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదుకానున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినదని వాతావరణశాఖ తెలిపింది. రాగల 24 గంటలలో నైరుతి బంగాళాఖాతంలో వాయువ్య దిశలోను, అటు పిమ్మట ఉత్తర దిశలోను కదిలి రాగల 48 గంటలలో పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉంది. దీంతో నేడు, రేపు తెలంగాణ లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కొన్ని జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. పంట కోత సమయం కాబడి రైతులు సైతం అలర్టుగా ఉండాలని సూచించింది.

# సౌదీ అరేబియా వీసాలు బంద్

విశాలభారతి, నేషనల్ బ్యూరో:



హజ్ యాత్రకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో సౌదీ అరేబియా కీలక నిర్ణయం తీసుకుంది. 14 దేశాల పౌరులకు వీసాల జారీని తాత్కాలికంగా నిలిపివేసింది. ఉమ్రా, బిజినెస్, కుటుంబ సందర్శన తదితర కేటగిరీ వీసాలపై ఈ నిషేధం ఉంటుంది. సరైన రిజిస్ట్రేషన్ లేకుండా హజ్ యాత్రకు వస్తున్న వారిని నిలువరించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు సౌదీ అధికారులు తెలిపారు. గత ఏడాది హజ్ సమయంలో రిజిస్టర్ కాని యాత్రికుల వల్ల తొక్కిసలాట చోటుచేసుకుంది. గత ఏడాది హజ్ యాత్రలో పాల్గొన్నవారిలో 12 వందలకు పైగా యాత్రికులు వివిధ కారణాలతో మృతి చెందారు. రిజిస్టర్ కాని యాత్రికుల వల్ల హజ్ లో తీవ్రమైన రద్దీ ఏర్పడిందని సౌదీ అధికారులు భావిస్తున్నారు. ఇలాంటి ఘటన మరోసారి పునరావృతం కాకుండా ఉండేందుకు సౌదీ పాలకుడు ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. వివిధ వీసాల జారీని తాత్కాలికంగా నిలిపివేశారు. వీసా నిబంధనలను కూడా మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. అయితే దౌత్య, నివాస ఆవాసితులు, హజ్ యాత్ర కోసం ప్రత్యేకంగా నమోదైన యాత్రికులకు ఈ నిషేధం వర్తించదు. సౌదీ వీసాలు ఆపేసిన దేశాల జాబితాలో భారత్ తో పాటు పాకిస్థాన్ కూడా ఉండటం గమనార్హం.

**సౌదీ ప్రభుత్వం వీసాలు నిరాకరించిన దేశాలు:**
ఇండియా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండొనేషియా, అల్జీరియా, జోర్డాన్, ఇరాక్, నైజీరియా, మొరాకో, సూడాన్, ట్యునీషియా, యెమెన్.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
08.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## లిక్కర్ ఆదాయం రూ.34,600 కోట్లు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణకు మద్యం అమ్మకాలు కిక్కెక్కించాయి. గతేడాదే అమ్మకాలు జోరుగా సాగాయంటే.. ఈసారి అంతకు మించి అన్నట్టుగా మందుబాబులు సత్తా చూపించారు. ఫలితంగా.. ఎక్సైజ్ శాఖకు భారీ ఆదాయం సమకూరింది. మద్యం అమ్మకాల ద్వారా 202425 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి రూ.34,600 కోట్ల ఆదాయం సమకూరింది. క్రితం ఆర్థిక సంవత్సరంతో పోల్చితే ఇది 7 శాతం అధికమని ఎక్సైజ్ శాఖ అధికారులు సోమవారం తెలిపారు. లిక్కర్ అమ్మకాలు బాగా పెరగడంతో ఈమేరకు ఆదాయం సమకూరినట్టు చెప్పారు. అయితే యునైటెడ్ బ్రూవరీస్ కొన్ని రోజులు తమ బ్రాండ్ బీర్ల సరఫరాను ఆపేయడంతో మొత్తంగా బీర్ల అమ్మకాలు గత ఏడాదితో పోలిస్తే 3శాతం తగ్గినట్టు తెలిపారు.



## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది

సూర్యాపేట,విశాలభారతి:

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం యోగా గురువు చాడ పాపి రెడ్డి తెలిపారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వారు సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రంలో సాధకులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం అనే నినాదానికి కట్టుబడి పని చేయాలన్నారు .అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే కొంతవరకైనా ఒక గంట ప్రతిరోజు వ్యాయామం చేయాలన్నారు.లేనిచో ఉబకాయం, బద్ధకం, నీరసం, మధు మోహం, బిపి, క్యాన్సర్ , కీళ్ల నొప్పులు మొదలగు వంటి రోగాలకు గురి కావలసి వస్తుందన్నారు. వాటికి దూరంగా ఉండాలంటే ప్రతిరోజు కనీసం ఒక గంట పాటు యోగా తో పాటు సరైన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా జీవించగలుగుతాం అని తెలిపారు. మన ఆరోగ్యం మీద మనకు తప్పని సరి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న పాత సామెత నూటికి నూరు పాళ్ళు నిజం కావాలంటే యోగా చేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితులలోఏ భయం లేకుండా ఏదైనా తినగలగడం దాన్ని జీర్ణించుకో గలగడం, హాయిగా నిద్రపోవడ మే మనిషికి నిజమైన ఆస్తి అన్నారు.ఆరోగ్యాన్ని పరిరక్షించుకున్న వారే అదృష్టవంతులనీ,మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంకోసం యోగా నిత్య సాధన చేయండి ఆరోగ్యంగా ఉండండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ పాదభాస్కర చారి వీ .లింగయ్య, వేల్పుల సుధాకర్ , లింగయ్య ,బాణాల శ్రీనివాస్, మంజుల, పద్మ, గోరంట్ల శ్రీనివాస్, మొదలగు సాధకులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని ఓర్వలేక టిఆర్ఎస్ బహిరంగ సభ

విశాలభారతి,ఎల్కతుర్తి:



అభివృద్ధిని ఓర్చుకోలేని కేసీఆర్ 1200 ఎకరాలలో రజతోత్సవ సభ ఇక్కడ పెడుతున్నాడని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గొర్రె మహేందర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఒడితల సతీష్ బాబు ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంగా ఏ రోజు ఎల్కతుర్తి మండలాన్ని పట్టించుకున్నదాఖలాలు లేవు అన్నారు. నేడు ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధికి ఒక కోటి 50 లక్షలు కూడా ఆధ్వర్యంలో మంజూరయ్య అభివృద్ధి జరుగుతున్న తరుణంలో ఓర్చుకోలేక ఇదే మండలంలో త్రిబుల్ ఐటీ మునిసిబు కోర్టు ఏసీబీ కార్యాలయం ఎమ్మార్వో ఆఫీస్ సాంక్షన్ అయ్యాయని మీరు ఇక్కడ సభలు పెట్టిన మిమ్ములను నమ్మే ప్రజలు లేరని తెలిపారు.



## ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- ఎమ్మెల్యే మందుల సామేలు.

అడ్డగూడూరు, విశాలభారతి:

ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది తుంగతుర్తి శాసనసభ్యులు మందుల హామీలు అన్నారు. మండల పరిధిలోని జానకిపురం, చిర్రగూడూర్ గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని కోరారు. దళారులకు వరి ధాన్యాన్ని విక్రయించకుండా ప్రభుత్వ నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించుకుని మద్దతు ధర పొందాలన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం లబ్ధిదారుడు జానకిపురం గ్రామానికి చెందిన అంబటి రామచంద్రు కుటుంబాన్ని సందర్శించి,వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి, తహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, ఏవో పాండురంగా చారి, పిఎసిఎస్ సీఈవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, ఇటికాల చిరంజీవి,బాలెంల విద్యాసాగర్, పాశం సత్యనారాయణ, కోట విద్య సాగర్ రెడ్డి, కేసరపు శ్రీనివాసరెడ్డి, బాలెంల సైదులు, మందుల సోమన్న,సమ్మయ్య, శ్రీను, నాగరాజు, శ్రీనివాస్ గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

- ఎమ్మెల్సీ మధుసుదనాచారి మాజీ ఎమ్మెల్యేలు వొడితల సతీష్ కుమార్ నన్నపు నేని నరేందర్

విశాలభారతి,ఎల్కతుర్తి:



బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండని ఎమ్మెల్సీ మధుసుదనాచారి మాజీ ఎమ్మెల్యేలు వోడితల సతీష్ కుమార్ నన్నపు నేని నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా సత్య సాయి గార్డెన్ లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మధుసూదన చారి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రజిత ఉత్సవ భారీ బహిరంగ సభను కార్యకర్తలు నాయకులు ముందుండి విజయవంతం చేయవలసిందిగా తెలిపారు. సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద ఈనెల 27 న జరగబోయే భారీ బహిరంగ సభకు లక్షలాదిమంది వస్తున్న సందర్భంగా స్థానిక మండల నాయకులు కార్యకర్తలు సభ స్థలాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పైన వ్యతిరేకతతో జనం ఉన్నందున సభ భారీ ఎత్తున సక్సెస్ అయ్యే అవకాశం ఉన్నది రాష్ట్రం నాలుగు మూలల నుంచి వచ్చే కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పార్కింగ్ సౌకర్యం అన్ని విధాల సౌకర్యాలు చేస్తున్నట్లు తెలిపారు ఎల్కతుర్తి మండలం కేంద్రం నుండి అన్ని గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా బహిరంగ సభకు తరలి రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు సభ కోసం భూములు ఇచ్చిన చింతలపల్లి రైతులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతం సదానందం రాష్ట్ర నాయకులు శోభన్ బాబు సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి మాజీ ఎంపీపీ తంగేడ శాలిని మహేందర్ మాజీ ఎంపీపీ మేకల స్వప్న మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కడారి రాజు మాజీ మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు గోల్లె మహేందర్ బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్ మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ నేత మండల ప్రధాన కార్యదర్శి జూపాక జడ్సన్ మండల యూత్ ఉపాధ్యక్షులు ఈర కమలాకర్ జాగృతి మండల అధ్యక్షులు విక్రమ్ గౌడ్ మహిళా నాయకులు క్రిష్ణ వేణి భాగ్య తదితరులు పాల్గొన్నారు



## హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి

విశాలభారతి,ఎల్కతుర్తి:

భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర మండల కోఆర్డినేటర్ అనిమిరెడ్డి కృష్ణారెడ్డి సోమవారం ఎల్కతుర్తి మండలంలోని దండేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిమిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత పది ఏళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతిస్తూ ఆ ప్రజాస్వామ్య పాలన కొనసాగిస్తుందని తెలిపారు. రాజ్యాంగ ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేసి తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కలరాస్తున్నారు అని పేర్కొన్నారు భారత రాజ్యాంగం ప్రజలకు సమాన హక్కులు సమ న్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను నేటి బిజెపి పాలకులు తీరు తీవ్ర ఆక్షేపనీయంగా ఉందని తెలిపారు రాజ్యాంగం ఇచ్చిన అమత స్వేచ్ఛను కాలరాస్తూ కట్టు బొట్టు తిండి పూజ అన్నిటి పైన ఆకాంక్షలు పెడుతూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారని ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పై ఉన్న అన్నారు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేసిన సన్న బియ్యం గ్రామంలలో ఓ నిరుపేద కుటుంబం తీసుకున్న సన్నబియ్యంతో గ్రామానికి పాదయాత్రగా వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు వారి ఇంటి వద్ద భోజనము ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డితో మాజీ మండల అధ్యక్షులు సంతాజి పాటు సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు గోడిశాల యాదగిరి గౌడ్ పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ మహిళా అధ్యక్షురాలు సుష్మ రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఏల్తూరి రత్నాకర్, అంబాల రమేష్ గడిపె నాగరాజ్ చిలుముల వినోద్ కుమార్ తదితరులు ఈ పాల్గొన్నారు



## ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలి

- ఆదివాసి జాతి హననాన్ని ఆపాలి
- ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు

కోదాడ, విశాలభారతి:

చత్తీస్గఢ్ లో ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలని, ఆదివాసి జాతి హననాన్ని ఆపాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలని కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు, ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డ వెంకటయ్యలు పాల్గొని మాట్లాడాతూ ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హత్యాకాండకు తెగబడుతున్నాయని అన్నారు. చత్తీస్గఢ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్య గావిస్తున్నారని విమర్శించారు. ఈ హత్యకాండను ప్రత్యేకించి ఆదివాసి జాతి కాళ్ళ కింద ఉన్న ఖనిజ సంపాదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పటం కోసం వారిని హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు, మేధావులు, ఆలోచనపరులు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించాలని అన్నారు. దేశంలో ఇప్పటికే ప్రభుత్వ రంగాలను కార్పొరేట్ కు కట్టబెట్టారని, నేడు అడవి సంపదను అదానికి అప్పగించడానికి 2026 మార్చి నాటికి అడవుల నుండీ ఆదివాసులను గెంటివేయడానికి ఆఫరేషన్ కగార్ ను తీసుకొచ్చిందని అన్నారు. ఆఫరేషన్ కగార్ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసి ప్రజానీకం జల్, జంగిల్, జమీన్ ఇజ్జత్ హమారా హై అంటూ అడవిని, అడవిలోని సహజ సంపదలను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల విరోచిత పోరాటంపై క్రూర మరణకాండను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని అన్నారు. ఆపరేషన్ కగార్ భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా తీసుకువచ్చారని వెంటనే ఉపసంహరించుకొని, అడవులను కాపాడాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అడవులను, అటవీ సంపదను కట్టబెట్టే ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రామారావు, అడ్వకేట్ ఊయల నర్సయ్య, టీపిటీఎఫ్ రాష్ట్ర నాయకులు కోటయ్య, టీపిటీఎఫ్ నాయకులు పెద్ద స్వామి, మస్తాన్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎన్ పాపిరెడ్డి, ఐఎఫ్టీయు జిల్లా సహాయ కార్యదర్శి వక్కవంతుల నరసింహారావు, రైతుకూలీ సంఘం నాయకులు అలుగుబెల్లి సత్యనారాయణ రెడ్డి, నాయిని వినయ్, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, పిఓడబ్ల్యు నాయకురాలు సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తానంచర్ల గంగదేవి దిష్టి పూజ

- పాల్గొన్నా ఎంసి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

నూతనకల్, విశాలభారతి:





యాదవుల కులదైవమైన దాన చర్ల గంగాదేవి దిష్టి పూజా కార్యక్రమం సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు.మాచనపల్లి యాదవుల ఆహ్వానం మేరకు శ్రీశ్రీ తానంచర్ల గంగమ్మ తల్లి దీష్టిపూజ కార్యక్రమం లో పాల్గొన్న తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో భారీ వర్షాలకు ప్రహరీ గోడ కూలిపోవడంతో మాచనపల్లి యాదవుల అభ్యర్థన మేరకు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడం జరిగింది అన్నారు. గంగమ్మ తల్లి దీవెనలతో యాదవులు, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ తల్లి దీవెనలు ఎప్పుడు ఉండాలని కోరుకున్నట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారులు యాసారపు లింగయ్య, వేల్పుల లింగయ్య, బొల్క లింగయ్య మాజీ ఎంపీటీసీలు బండపల్లి సాగర్, గాజుల వెంకటయ్య, పసుల అశోక్ యాదవ్ , బొల్క సైదులు యాదవ్ , యాదవ సంఘం నాయకులు బొల్క గంగయ్య,వేల్పుల లింగయ్య, వీరబొయిన వెంకన్న, బొల్క మల్లయ్య,వేల్పుల నర్సయ్య, బొల్క సందీప్, వీరబొయిన పెద్ద యర్రయ్య,బొల్క అవిలయ్య, మట్టిపల్లి సందీప్, వీరబొయిన గంగాధర్, బొల్క నవీన్, వేల్పుల ఉప్పలయ్య, గుండాల పిచ్చయ్య, గుండేబొయిన నాగయ్య, బొల్క సోమయ్య* కాంగ్రెస్ పార్టీ నాయకులు సురుగు రామచంద్రు, గుగులోతు రవి, కొంపల్లి యల్లయ్య,గుగులోతు బాలు, గుగులోతు వీరన్న భయ్యా గణేష్, బండపల్లి మహేష్, మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు

### ఈసారి బిగ్ బాస్ హోస్ట్ నాగార్జున కాదా...?

తెలుగు రాష్ట్రాల్లో బిగ్‌బాస్ రియాలిటీ షోకు ప్రేక్షకుల నుంచి విపరీతమైన క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. హీరో నాగార్జున హోస్ట్‌గా నిర్వహిస్తున్న బిగ్‌బాస్ రియాలిటీ షో ఇప్పటి వరకూ ఎనిమిది సీజన్‌లు పూర్తి చేసుకుంది. త్వరలో తొమ్మిదో సీజన్ మొదలు కానున్నది. ఈ నేపథ్యంలో హోస్ట్ మారే అవకాశం ఉందంటూ టాక్ నడుస్తోంది.నాగార్జున స్థానంలో మరో నట దిగ్గజం నందమూరి బాలకృష్ణ (బాలయ్య) రానున్నారంటూ ప్రచారం జరుగుతోంది. ప్రతి సారి నాగార్జుననే కొనసాగిస్తే ప్రేక్షకుల నుంచి అనుకున్నంత పాజిటివ్ రెస్పాన్స్ రావడం లేదని యాజమాన్యం భావిస్తోందట. నాగార్జున హోస్ట్‌గా సమర్థవంతంగా, ప్రేక్షకులను ఆకట్టుకుంటూ షో నిర్వహిస్తున్నప్పటికీ ప్రేక్షకులు కొత్తదనం కోరుకుంటున్నందున బాలయ్యను తీసుకువచ్చేందుకు యాజమాన్యం ప్రయత్నిస్తోందని ప్రచారం జరుగుతోంది.

## GENERAL NEWS




# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

- **భద్రాద్రి కొత్తగూడెం పోలీసుల తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టండి.**

**సూర్యాపేట,విశాలభారతి:**

చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్యగావిస్తు, ఈ హత్యాకాండను, ప్రత్యేకించి ఆదివాసి జాతిని స్వదేశీ విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు తీవ్రంగా ఖండించాలని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లా రెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అటవినీ, అటవిలోని సహజ సంపదలను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల, గిరిజనుల వీరోచిత పోరాటంపై క్రూర మారణకాండను కేంద్రంలోని నరేంద్ర మోడీ, అమిత్ షా బిజెపి సంకీర్ణ ప్రభుత్వం ప్రయోగిస్తుందని ఆరోపించారు. కార్పొరేట్ సంస్థల నుండి అడవులను ఆ అడవులలోని అపారమైన సహజ సంపదలను, ఖనిజ నిక్షేపాలను, వనరులను పరిరక్షించడం కోసమే ఆదివాసి, గిరిజన, అడవిని నమ్ముకొని జీవిస్తున్న ప్రజలు పోరాడుతున్నారని అన్నారు. ఆ పోరాటానికి మావోయిస్టు లాంటి అనేక కమ్యూనిస్టు విప్లవ పార్టీలు మద్దతు తెలుపుతున్నాయని తెలిపారు. దీన్ని జీర్ణించుకోలేని మోడీ బిజెపి ప్రభుత్వం కక్షపూరితంగా ఈ పోరాటాలను ప్రధానంగా అడవిపై జీవిస్తున్న ఆదివాసీలను అడవుల నుండి నిర్దాక్షిణ్యంగా గెంటి వేయడం కోసం ఆపరేషన్ కగార్ పేరుతో అంతిమ యుద్ధాన్ని ఆదివాసి, గిరిజన ప్రజలపై ప్రయోగించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ సంపాదన బడా కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి పోనివ్వకుండా రక్షించుకుంటామని, ఆ దిశగా ప్రజలు ప్రజాస్వామ్యకువాదులు, మేదావులు ఆలోచించాలని, ఆపరేషన్ కగార్ లాంటి వాటిని తిప్పి కొట్టాలని ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, ప్రధాన కార్యదర్శి డి రవి, రాష్ట్ర నాయకులు బండి రవి, డివిజన్ నాయకులు ఆలకుంట్ల లింగయ్య పాల్గొన్నారు.



# రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- **గాంధీనగర్ లో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**
- **సూర్యాపేట తహసీల్దారు శ్యామ్ సుందర్ రెడ్డి.**

**సూర్యాపేట,విశాలభారతి:**

రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని సూర్యాపేట తహసీల్దారు శ్యామ్ సుందర్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట మండలం గాంధినగర్ లో పిఎసిఎస్ పిల్లలమర్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సూర్యాపేట తహసీల్దారు శ్యామ్ సుందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడానికి సూర్యాపేట మండలంలో 37 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏడు కేంద్రాలు, ఐకెపి ఆధ్వర్యంలో 23 కేంద్రాలు, మెప్మా ఆధ్వర్యంలో ఏడు కేంద్రాలు మొత్తం 37 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన తరువాత 48 గంటలలో రైతుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే రవాణా చేసే విధంగా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. వేసవికాలం కాబట్టి తేమశాతం తక్కువగానే వుంటుందని, ఒక వేళ అకాల వర్షాలు వచ్చినప్పటికి ప్రతి గింజ ధాన్యం కొనుగోలు చేయాలని రైస్ మిల్లర్లకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. రెవెన్యూ, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల పర్యవేక్షణలో ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సందీప్,ఎఈవో స్వాతి, పిఎసిఎస్ సిబ్బంది వెంకటేశ్వర్లు, నాగరాజు, నవకాంత్, వీరయ్య , రైతులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**బాల్కొండ,విశాలభారతి:**

ముచ్కూర్ సొసైటీ,ఐకెపి ఆధ్వర్యంలో ముచ్కూర్, పల్లికొండ,బాచెన్ పల్లి,పిప్రి, రాహత్ నగర్,గోను గొప్పుల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముచ్కూర్ సొసైటీ చైర్మన్ బంగ్లా దేవేందర్,కాంగ్రెస్ నాయకులు బోదిరే స్వామి,జె.జె నర్సయ్య,కోరడి రాజు,అనంత్ రావ్,కన్నె సురేందర్,కోరడి లింబాద్రి,ఐకెపి సిబ్బందితో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...కొనుగోలు కేంద్రాన్ని రైతులు అందరూ వినియోగించుకోవాలని అన్నారు. దళారులకు ధాన్యాన్ని అమ్మకూడదని వివరించారు. అలాగే ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్ కు రూ.2,320,కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ.2,300 ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.కాబట్టి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రైతులు ధాన్యం అమ్మిన తర్వాత సెంటర్ నిర్వాహకులకు ఆధార్ కార్డ్,బ్యాంక్ పాస్ బుక్,పట్టాదర్ పాస్ బుక్ అందజేయాలని తెలిపారు.అలాగే రైతులు 17% తేమ ఉన్న వడ్లను మాత్రమే కేంద్రానికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు గంగారెడ్డి,సొసైటీ డైరెక్టర్లు గాండ్ల బాలయ్య,ఈదపు శ్రీనివాస్,లావణ్య అశోక్,ఓడ్యల లక్ష్మణ్,బంగ్లా లక్ష్మీ,నర్స గౌడ్, ఆయా గ్రామాల రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# హిందూధర్మం ఎంతో గొప్పది

- **మాజీ మంత్రి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల**

**బాల్కొండ,విశాలభారతి:**

హిందూ ధర్మం ఎంతో గొప్పదని మాజీ మంత్రి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమవారం వేల్పూర్ మండల కేంద్రంలోని హనుమాన్ దీక్ష భక్తులకు భిక్ష (అన్నదానం) కార్యక్రమం ఎమ్మెల్యే ఏర్పాటు చేశారు.మండల కేంద్రంలోని జంబియన్ ఆలయం వద్ద దీక్ష సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ దీక్ష భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...సకల కోటి మానవాళి రక్షణ కోసం,మన అందరికి కోసం,పక్కవాడికి కూడా నష్టం చేయకుండా ఉండటానికి ఆదుకునే దిశలో మన దాంట్లో పరివర్తన రావటానికి మన హిందూ ధర్మంలో అనేక సూక్తులు, శ్లోకాలు ఉంచబడినయని అన్నారు.ఇవాళ మన హిందూ ధర్మాన్ని పాటిస్తు..సకల మానవాళి యొక్క భగవంతుని ప్రార్థిస్తూ ముఖ్యంగా ఆంజనేయస్వామి లోక రక్షకుడిగా పేరుందన్నారు.బిక్ష కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి హనుమాన్ దీక్ష చేపట్టిన భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భజన కార్యక్రమంలో స్థానికులను ఎంత ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు,హనుమాన్ దీక్ష భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ సభకు ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలిరావాలి

- **రాదు అనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్**
- **మాట తప్పని,మడమ తిప్పని నాయకుడు...కేసీఆర్**
- **మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**

**బాల్కొండ,విశాలభారతి:**

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం జరిగి 25 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా వరంగల్ ఎల్కుతుర్తిలో ఈ నెల ఏప్రిల్ 27న జరుగు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభకు బాల్కొండ నియోజకవర్గం నుండి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.ఆవిర్భావ సభ విజయవంతం చేయడానికి పార్టీ అధ్యక్షులు కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు బాల్కొండ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో వేల్పూర్ లో నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ...గత 60 ఏండ్లుగా ఆంధ్ర పాలకుల కబంధ హస్తాల్లో నలిగిన తెలంగాణ విముక్తి కోసం ఆనాడు కేసీఆర్ ఒక్కడిగా బయలు దేరారని ఎమ్మెల్యే అన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎన్నో ఒప్పందాలు బుట్ట దాఖలు అయ్యి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలంటే ఒక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అన్ని సమస్యలకు పరిష్కారం అని,రాష్ట్ర సాధనే లక్ష్యంగా తన అన్ని పదవులకు కేసీఆర్ రాజీనామా చేశారని తెలిపారు. 2001లో పార్టీ స్థాపించి 14 ఏండ్లుగా శాంతి యుతంగా అనేక పంథాలో ఉద్యమాన్ని ముందుండి కేసీఆర్ నడిపించారని అన్నారు.తెలంగాణ సబ్బండ వర్ణాలను ఒకతాటి పైకి తీసుకొచ్చి పార్లమెంటరీ పంథాలో తెలంగాణ రాష్ట్రాన్ని సాదించిన ఘనత కేసీఆర్ కి దక్కిందని తెలిపారు.వచ్చిన తెలంగాణలో 10ఏండ్లు మానవీయ కోణంలో కేసీఆర్ పరిపాలన అందించారని అన్నారు.ఇటు పేద ప్రజల సంక్షేమం అటు అభివృద్ధిని సమాంతరంగా పెరిగెత్తించి తెలంగాణ రాష్ట్రాన్ని అనేక రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా కేసీఆర్ ఉంచరని తెలిపారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందని తెలిపారు. అధికారం కోల్పోయిన వేరవకుండా ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన సైనికులుగా పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎక్కడికక్కడ చురుకైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాడుతున్నారు.అయి నోడు కానోడు,తెలిసినోడు తెలనోడు బీఆర్ఎస్ పార్టీపై నోటి కొచ్చినట్లు వాగుతున్నారు.వారందరికీ సమాధానం చెప్పటానికి వరంగల్ సభ వేదిక కానున్నదని తెలిపారు. నియోజకవర్గం ప్రతి గ్రామము నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వరంగల్ సభకు తరలి రావాలని,రానున్న మూడు రోజుల్లో వరంగల్ సభను విజయవంతం చేయడానికి గ్రామ గ్రామన సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.






# రోడ్లపై ధాన్యం ఆరిపోయద్దు

**-సైదాపూర్ ఎస్సై చదువాల తిరుపతి.**

**విశాలభారతి,సైదాపూర్:**

సైదాపూర్ మండలంలోని పలు గ్రామాలలో రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దని ఎస్సై చదువాల తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రైతులు ధాన్యం రోడ్లపై ఆరబోస్తుండటంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. రైతులు వ్యవసాయ ఉత్పత్తులను ఆరబోయడానికి రోడ్లను వినియోగించుకుంటున్నారు. వరి ధాన్యం, జొన్న, మొక్కజొన్న పంటలను ఆరబోయడానికి సమీపంలోని రోడ్లను కల్లాలుగా వాడుకుంటున్నారు.ఉదయం ఆరబోసిన ధాన్యాన్ని సాయంత్రం కుప్పలు చేసి రాత్రిళ్లు అక్కడే ఉంచుతున్నారు. రాత్రి సమయంలో కుప్పలు గమనించకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు.మండలంలోని దుద్దునపల్లి, ఎక్లాస్పూర్, సోమరం, వెన్నంపల్లి, జాగిరిపల్లి, రామచంద్రాపూర్ తదితర గ్రామాలలో ధాన్యం కుప్పలు రోడ్లపై ఆరబోస్తున్నారు.ధాన్యం ఆరబోయకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు అవగాహన కల్పించాలని వాహన దారులు, ప్రయాణికులు పోలీసులను కోరుతున్నారు.

# ఉపాధి హామీ పని వేతనం రూ.7 పెంచడం కూలీలను అవమానించడమే

- **ఆహార ఉత్పత్తుల ధరలు 11 శాతం పెరిగితే ఉపాధి వేతనం పెరుగుదల రెండు శాతమా?**
- **పార్లమెంట్ సభ్యులకు పెంచుకున్నట్లు మూడవ వంతు వేతనాలను కూలీలకు పెంచాలి**
- **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్**

**కోదాడ, విశాలభారతి:**

ఆహార వస్తువుల ధరలు 11శాతం, నిరుద్యోగం రేటు ఏడు శాతం పెరిగిందని చెప్పిన కేంద్ర ప్రభుత్వ గణాంకాలను పక్కనపెట్టి ఉపాధి కూలీల కనీస వేతనాన్ని ఏడు రూపాయలకు పెంచడం గ్రామీణ పేదలను అవమానించడమే అవుతుందని, పార్లమెంట్ సభ్యులు ప్రస్తుతం ఉన్న వేతనంలో మూడో వంతు వేతనాన్ని అదనంగా పెంచుకున్నట్లు ఉపాధి కూలీల వేతనాన్ని కూడా సవరించి అదే మాదిరి పెంచాలని, ఆహార ఉత్పత్తుల ద్రవయోల్బణం 11 శాతం పెరిగితే కూలీల వేతనాలను రెండు శాతానికి పెంచడం భారతదేశ సిగ్గుపడే అంశం అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కోదాడ లోని సుందరయ్య భవన్ లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాప్ కు ముఖ్య అతిధిగా ఆయనహాజరై మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం 26000 లను అమలు చేయాలని చెప్పిన డైరెక్షన్ కూడా పార్లమెంట్ పరిగణలో తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. కేరళలోని వామపక్ష ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు అమలు అమలు చేస్తున్నట్లు రోజు కూలి ఎనిమిది వందల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు అధ్యక్షుతన జరిగిన సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిమట్టిపల్లి సైదులు, సీఐటీయూ జిల్లా నాయకులు మిట్టకదుపుల ముత్యాలు, బి స్వరాజ్యం, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వర్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లానాయకులు పులుసు సత్యం తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
08.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



vishalabharathi Telugu Daily

## టీ20 క్రికెట్లో చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ

ముంబయి వాంఖడే స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్ మధ్య ఐపీఎల్ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అద్భుతమైన ఘనత సాధించాడు. టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా 13,000 పరుగులు చేసిన భారత బ్యాట్స్ మన్ గా చరిత్ర సృష్టించాడు. ఈ ఫార్మాట్‌లో 13 వేల పరుగులు చేసిన తొలి భారత క్రికెటర్‌గా కూడా నిలిచాడు. కోహ్లీ 386 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత అందుకున్నాడు. నేటి మ్యాచ్‌లో కోహ్లీ అద్భుతమైన ఫామ్‌ను కనబరిచాడు. జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో సిక్సర్ బాది అభిమానులను అలరించాడు. కేవలం 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

GENERAL NEWS



## పార్టీలకు అతీతంగా అభివృద్దే మా ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.
- వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎల్బీనగర్ లో అన్ని చోట్ల కాంగ్రెస్ విజయం పక్క.

ఎల్బీనగర్ ,విశాలభారతి:

ఎల్బీనగర్ నియోజకవర్గంలో రూ.110 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు శంకుస్థాపనలు చేశారు. కొత్తపేట సప్తగిరి కాలనీ వద్ద, మనసురాబాద్ సహారా ఏస్టేట్స్ వద్ద, లింగోజిగూడ గౌతమ్ నగర్ వద్ద, వనస్థలిపురం డివిజన్ క్రిస్టియన్ కాలనీ వద్ద, హస్తినాపురం డివిజన్ భీమా నగర్ చౌరస్తా వద్ద మంత్రి శ్రీధర్ బాబు టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ , ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి , బొగ్గారపు దయానంద్ , రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి , కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , రాగుల వెంకటేశ్వర్ రెడ్డి , సుజాత నాయక్ ల తో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎల్బీనగర్ లో వేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రూ.110 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. మధుయాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్లో మిగిలిపోయిన అన్ని ప్రాంతాలలో సిసి రోడ్లు, డ్రైనేజీ మంచినీరు తదితర మౌలిక సదుపాలన్నీ కల్పిస్తామని .. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్తుందని వివరించారు. హైదరాబాద్ నగర్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది అన్నారు. గోదావరి నీటిని హైదరాబాద్ కు తరలించి నగరవాసులకు ఎలాంటి తాగునీటి సమస్య లేకుండా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. మూసీ నదిని ప్రక్షాళన చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామన్నారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎల్బీనగర్ లో అన్ని చోట్ల కాంగ్రెస్ విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిరి శివ చరణ్ రెడ్డి,హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నేలపాటి రామారావు,బుడ్డ సత్యనారాయణ, పాశం అశోక్ కుమార్ గౌడ్, పార్టీ డివిజన్ అధ్యక్షులు డిండి శశిధర్ రెడ్డి, చెనగోని రవి కుమార్ గౌడ్, నరసింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వజీరు ప్రకాష్ గౌడ్,దాము మహేందర్ యాదవ్, దేరింగ్ల కృష్ణ, మహిళా కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాతా రెడ్డి, మహిళా నాయకురాలు రజిని రావు రాజేశ్వరి, వసంత, కవిత, భాను, లతా గౌడ్,మమత, రవికాంత్,ఎస్టీ సెల్ ఎల్బీనగర్ అధ్యక్షులు రమేష్ నాయక్, గణేష్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, కొండోజు శ్రీనివాస్, నరేశ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.







## మున్నూరు కాపు సంఘం నూతన పాలక మండలి ప్రమాణస్వీకారం

- అధ్యక్షుడిగా నాయికోటి భోజయ్య
- ప్రధాన కార్యదర్శిగా ఉప్పరి రమేష్
- నేటి నుంచే రెండు కొత్త హామీలకు పాలకవర్గం ఆమోదం

పటాన్ చెరు,విశాలభారతి

పటాన్ చెరు మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. డివిజన్ కేంద్రంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో సోమవారం ఉదయం నూతన అధ్యక్షుడిగా నాయికోటి భోజయ్య ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులందరూ తమ తమ ప్రమాణ స్వీకారాలను పూర్తి చేశారు. నూతన కార్యవర్గంలో మున్నూరు కాపు కుల సభ్యులందరికీ సముచిత న్యాయం జరిగేలా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నాయికోటి భోజయ్య మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రెండు కొత్త హామీలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మున్నూరు కాపు కుల సంఘ సభ్యులలో ఎవరైనా అకాల మృతి చెందితే, గతంలో 10 వేలకే పరిమితమైన దహన సంస్కారాల ఆర్థిక చేయూతను 21 వేలు అందించేలా నూతన కార్యవర్గం ఆమోదించిందని, సంఘ సభ్యులలో ఎవరైనా నిరుపేద ఆడబిడ్డ కల్యాణానికి పూస్తే మెట్టెలు ఇస్తామని తెలిపారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీలన్నింటినీ విడతల వారీగా అమలు చేస్తామని బోజయ్య ప్రకటించారు.

**- కొలువుదీరిన పాలకమండలి...**

గౌరవ అధ్యక్షులుగా బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా ఉప్పరి రమేష్ కుమార్(మనం పత్రిక ఎడిటర్), ముఖ్య సలహాదారుడిగా నర్ర బిక్షపతి, గౌరవ సలహాదారులుగా కాసాల శంకర్, బాయికాడి పెంటయ్య, కోశాధికారిగా గాదె మహేందర్, సహాయ కోశాధికారిగా మేకల శివకుమార్, ఉపాధ్యక్షులుగా నాయికోటి జీతయ్య, కాసాల యాదయ్య, నర్ర రామారావు, మైలారం అశోక్, గాదే సుధాకర్, యంజాల మల్లేష్ కార్యదర్శులుగా కొడకంచి భార్గవ్, మేకల జగదీష్, సంయుక్త కార్యదర్శులుగా గాదె శ్రీనివాస్, సంజీవ్, నాయి కోటి సత్యం, నర్రా సత్యనారాయణ, ఉప్పరి అభిషేక్ కుమార్, ప్రచార కార్యదర్శులుగా యంజాల రాజేష్, మున్నూరు విక్రం, మల్లం పవన్, నాయికోటి శ్రీకాంత్ లతోపాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

**అభినందించిన ఎమ్మెల్యే జీఎంఆర్...**

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మున్నూరు కాపు సంఘం కొత్త పాలక మండలిని అభినందించారు. సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు నూతన కార్యవర్గానికి తన సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాయికాడి విజయ్, నివర్తిదేవ్ ఎట్టయ్య, టప్పా కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొల్కూరి నరసింహారెడ్డి, ఉప్పరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల గొంతుకనవుతా

- ఎమ్మెల్సీగా అంజిరెడ్డి ప్రమాణ స్వీకారం

పటాన్ చెరు,విశాలభారతి

శాసనమండలిలో పట్టబద్రుల గొంతుకనవుతానని, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ సీ.అంజి రెడ్డి అన్నారు. మెదక్, కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీగా గెలిచిన అంజిరెడ్డి సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. శాసన మండలిలో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో ఆయన ఎమ్మెల్సీగా ప్రమాణం చేశారు.ఈ సందర్భంగా రామచంద్రాపురం పట్టణంలోని ఆయన నివాసం నుండి ప్రమాణ స్వీకారానికి కార్యకర్తలతో బయలుదేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ఈ విశిష్ట అవకాశాన్ని నాకు కల్పించిన భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి, తోడుగా నిలిచిన కార్యకర్తలకు, తనపై విశ్వాసంతో మద్దతుగా నిలిచిన గ్రాడ్యుయేట్ ఓటర్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పట్టభద్రుల గొంతుకగా శాసనమండలిలో తన స్వరం వినిపిస్తానని అన్నారు. కార్యక్రమంలో బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ కోదండ రామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

- శ్రీరామనవమి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ దూసరి సుజాత యాదయ్య గౌడ్
- ముఖ్యఅతిథిగా మల్ రెడ్డి రంగారెడ్డి,ఆర్ డి ఓ అనంతరెడ్డి,ఎసిపి కాశిరెడ్డి, ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి

పెద్ద అంబర్పేట్, విశాలభారతి:

అబ్దుల్లాపూర్మెట్ మండల కవాడి పల్లి గ్రామంలో కొండపై కొలువై ఉన్న శ్రీ కోదండ రామచంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఆదివారం రాత్రి శ్రీశ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ అంగరంగ వైభవంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి, వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డితో పాటు కలిసి కల్యాణ మహోత్సవం వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు, కవాడి పల్లి గ్రామ భక్తులే కాకుండా పరిసర ప్రాంతాల నుండి భక్తులు స్వామివారి కల్యాణ మహోత్సవానికి భారీ సంఖ్యలో రావడం జరిగిందని ఆలయ ప్రాంగణంలో రామనామ స్మరణతో మారు మోగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు, కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్లు కలగకుండా ఏర్పాటు చేశామని కాపాడిపల్లి గ్రామం పంచాయతీ మాజీ సర్పంచ్ దూసరి సుజాత యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామ నవమి పండుగ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన భక్తులను అలరించే ఇందుకు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది,భక్తులు భారీ సంఖ్యలో చేరుకోవడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం చోటు చేసుకుంది ఆలయ కమిటీ సభ్యులు భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్ ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి ,పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, అబ్దుల్లాపూర్మెట్ రైతు సహకార సంఘం డైరెక్టర్ రాజశేఖర్, స్థానిక మండల పార్టీ నాయకులు, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





## పేటలో ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేకం

- పాల్గొన్న సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి సురేఖ దంపతులు.

సూర్యాపేట,విశాలభారతి:

సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి నవరాత్రి ఉత్సవములు పురస్కరించుకొని సోమవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవాన్ని మందిర అర్చకులు ధరూరి సింగరాచార్యులు, ధరూరీ రాఘవచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తులకు అభిషేకాలు నిర్వహించి, భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు అలంకరింపజేసి శాస్త్రోక్తంగా ఈ పట్టాభిషేక మహోత్సవాన్ని కన్నుల పండుగ గా నిర్వహించారు. కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, సురేఖ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాభిషేక మహోత్సవాన్ని భక్తులకు అర్చకులు వివరించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రేమలత ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, హైమావతి, కోశాధికారి సోమ అశోక్, శోభ దంపతులు, కమిటీ సభ్యులు కర్నాటి రవి, కుక్కడపు శ్రీనివాసు, సోమ సుమన్,షీలా శంకర్ , మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## దొరికిన ఫోన్‌ను పోలీసులకు అప్పగించిన రిపోర్టర్

విశాలభారతి, ఎల్కతుర్తి:

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెరకు చెందిన 'దిశ' పత్రిక రిపోర్టర్ చీర్లవంచ హరీష్ నిజాయతీ చాటుకున్నాడు. దామెర నుండి ఇందిరానగర్ వెళ్లే దారిలో రూ. 10 వేలు విలువ చేసే సెల్ ఫోన్‌ను గుర్తు తెలియని వ్యక్తి పోగొట్టుకోగా, ఆ సెల్‌ఫోన్‌ను గుర్తించిన హరీష్ ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్ కుమార్ కు సోమవారం అందజేశారు. ఆ ఫోన్ ను పోగొట్టుకున్న వ్యక్తిని సెంట్రల్ ఎక్విపెమెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) సిస్టమ్ ద్వారా గుర్తించి అందజేస్తామని ఎస్సై తెలిపారు. దొరికిన వస్తువులను ఎవరికీ చెప్పకుండా దాచుకునే ఈ రోజుల్లో.. సెల్‌ఫోన్‌ను పోలీసు స్టేషన్‌లో అప్పజెప్పి నిజాయతీ చాటుకున్న హరీష్‌ను ఎస్సై అభినందించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మెదలాలని ఈ సందర్భంగా ఎస్సై యువతకు సూచించారు.



## అంగరంగ వైభవంగా రాములోరి రథోత్సవం

- గ్రామంలో మార్మోగిన రామనామస్మరణ
- తరలివచ్చిన భక్తులు
- రాజు నాయక్ ఆధ్వర్యంలో రాములవారి రథోత్సవం

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:

శ్రీరామ నవమి పురస్కరించుకొని సోమవారం యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో ఉత్సవ మూర్తులైన శ్రీ సీతా, లక్ష్మణ సమేతుడైన రామచంద్ర స్వామి వార్ల ఉత్సవ మూర్తులను గర్భగుడి నుంచి మంగళ వాయిద్యాల నడుమ పుష్ప విరాజీతమైన చంద్రరథం పైకి తీసుకొచ్చి గ్రామంలోని పురవీధుల్లో అంగరంగ వైభోగంగా తిప్పారు. మాజీ సర్పంచ్ వర్త్యావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో ఈ రథోత్సవం నిర్వహించారు. అప్పటికే దేవతామూర్తుల రాక కోసం ఎదురు చూస్తున్న భక్త జనం అంతా ఒక్కసారిగా జై శ్రీరామ్ అంటూ భక్తి పారవశ్యంతో నినదించారు. భక్తులు రథం పై కొలువుదీరిన దేవతామూర్తులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్ , కొండాపురం శ్రీశైలం, గౌర శేఖర్, నేర్ర భాష, దయాకర్ మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
08.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
6
vishalabharathi Telugu Daily

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నెల్లికంటి సత్యం



మునుగోడు,విశాలభారతి:

శాసన మండలిలో ఎమ్మెల్యే కోటలో ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న సింగిల్ విండ్ డైరెక్టర్ జిట్టగోని యాదయ్య బొల్లం వెంకన్న తదితరు పాల్గొన్నారు





# ప్రజావాణి కార్యక్రమానికి వినతుల వెల్లువ

- ప్రజావానికి 56 ఫిర్యాదులు
- ఫిర్యాదులకు సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచన
- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి సంగీత

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:

ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులు జిల్లా రెవెన్యూ అధికారి సంగీత స్వీకరించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ సంగీత మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 56 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





# పర్యాటక కేంద్రాలుగా పటాన్ చెరు చెరువులు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.10 కోట్ల 78 లక్షలతో పటాన్ చెరు తిమ్మక్క చెరువు, ముత్తంగి ఎంక చెరువుల అభివృద్ధి, సుందరీకరణ పనులకు శంకుస్థాపన

పటాన్ చెరు,విశాలభారతి

పటాన్ చెరు డివిజన్ పరిధిలోని తిమ్మక్క చెరువు, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి గ్రామ పరిధిలోని ఎంక చెరువులను హెచ్ఎండిఏ ద్వారా 10 కోట్ల 78 కోట్ల లక్షల రూపాయలతో పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఉదయం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి రెండు చెరువుల వద్ద సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు, ముత్తంగి పరిధిలో ప్రజలకు ఆహ్లాద కేంద్రాలుగా ఉండేందుకు చెరువులను సుందరీకరణ చేపడుతున్నామని తెలిపారు. ప్రతి చెరువు కట్ట పైన సెంట్రల్ లైటింగ్ సిస్టం, గ్రీనరీ, వాకింగ్ ట్రాక్, పిల్లలు ఆడుకునేందుకు పార్క్, తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అతి త్వరలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నిధులు సరిపోని పక్షంలో సి ఎస్ ఆర్ ద్వారా మరిన్ని నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, హెచ్ఎండిఏ చెరువుల విభాగం డి ఈ రామకృష్ణ, ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్, తెల్లాపూర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు పట్టణ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కుమార్ గౌడ్, సిల్వేరి శ్రీనివాస్, మేరాజ్ ఖాన్, కిట్టు, రామకృష్ణ, యాదయ్య, ప్రభాకర్ గుప్తా, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, అంజాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- బర్త్డే వేడుకలు నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నేతలు
- నిరుపేద కుటుంబాలకి నిత్యావసర వస్తువులు అందజేత
- కట్ట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయకులు

ఇబ్రహీంపట్నం,విశాలభారతి

ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కుమారుడు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) సోమవారం పుట్టిన రోజు సందర్భంగా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు జెర్కొని రాజు, విద్యార్థి విభాగం అధ్యక్షుడు మడుపు శివ సాయి అధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో నిరుపేద కుటుంబాలకి నిత్యావసర వస్తువులు అందించారు. అనంతరం కట్టమైసమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి బంటి సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని వేడుకున్నమని అన్నారు. వినోబానగర్ లోని స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ లో అందుల వసతి గృహం లో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మంద సురేష్ , యువజన విభాగం నియోజకవర్గం కార్యదర్శి పాతూరి రాజేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ భరత్ రెడ్డి,నాయకులు కొండ్రు ప్రవీణ్, పి. రాజ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోరా రమేష్ టిల్లు, మంచాల మండలం బీఆర్ఎస్వి అధ్యక్షుడు ఆంగోతు ప్రవీణ్ నాయక్ (బొట్టు) తదితరులు పాల్గొన్నారు..




# ఈ నెల 16న కేఎస్ పీపీ పట్టభద్రుల దినోత్సవం

- ముఖ్య అతిథిగా హాజరుకానున్న కేంద్ర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు

పటాన్ చెరు,విశాలభారతి:

ప్రతిష్టాత్మక కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) తృతీయ పట్టభద్రుల దినోత్సవాన్ని ఏప్రిల్ 16న (బుధవారం) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలోని కిన్నెర్ సెమినార్ హాలులో నిర్వహించ నున్నారు. పబ్లిక్ పాలసీ స్నాతకోత్తర (పీజీ) డిగ్రీని పూర్తిచేసిన దాదాపు 30 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా పట్టాలను ప్రదానం చేయనున్నారు. దీనికి ముఖ్య అతిథిగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు హాజరు కానున్నారు. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్, కేఎస్ పీపీ సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ కన్వాల్, ఉపకులపతి ఎర్రోల్ డిసౌజా, గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, కేఎస్ పీపీ డీన్, రాయబారి సయ్యద్ అక్బరుద్దీన్, రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ చిరస్మరణీయ సందర్భం గ్రాడ్యుయేషన్ విద్యార్థుల కృషి, అంకితభావాన్ని గుర్తించడమే కాకుండా, ప్రగతిశీల, సమ్మిళిత సమాజాన్ని రూపొందించడంలో ప్రజా విధానం యొక్క కీలక పాత్రను కూడా నొక్కి చెబుతుంది. పాలనలో నాయకులను ప్రోత్సహించాలనే తన లక్ష్యాన్ని కేఎస్ పీపీ కొనసాగిస్తున్నందున, ఈ కార్యక్రమం ప్రజా క్షేత్రంలో అర్థవంతమైన మార్పును నడిపించడానికి భవిష్యత్ సహచరులకు ప్రేరణగా ఉపయోగపడుతుందని ఆశిస్తున్నారు.



# సేవ్ హస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి.
- మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి.

మేడిపల్లి, విశాలభారతి:

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సేవ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ శిబిరంలో ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందని, సేవ్ హాస్పిటల్ నందు కార్డియాలజీ, యూరాలాజీ,న్యూరాలాజీ,జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ,పీడియాట్రిక్స్ మొదలైన సేవలు తక్కువ ధరలకే సామాన్యులకు అందుబాటులో ఉన్నాయని ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని హాస్పిటల్ ఎం.డి సామ రాజి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ.. వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని.. తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చన్నారు.ఇలాంటి వైద్య శిబిరాలు తరచూ ఏర్పాటు చేస్తూ ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న సేవ్ హాస్పిటల్ యాజమాన్యానికి, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి,మాస రమేష్ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలి

- సీతాఫల్మండి లో జర్నలిస్టుల సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

సికింద్రాబాద్, విశాలభారతి :

సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్మండి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యంగౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల పరిస్థితి నేడు ఆగమ్యగోచరంగా మారిందని, తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు వార్తలు రాసి ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులతో పాటు, ఉద్యమ వార్తలు రాసిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫోటో, వీడియో, డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలిపిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమం కు ఫోటో, వీడియో,ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయం చేయాలని కోరారు. ఏప్రిల్ 13వ తేదీన సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి, టి యు జేఏసీ సెక్రెటరీ తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, చర్చల చంద్రన్న ప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు బ్రహ్మం, చికోటి శ్రీనివాస్, భాస్కర్, సాక్షి శ్రీనివాస్, మహేందర్, మున్నూరు చందు,కల్పన కే రాజేంద్రప్రసాద్, యశ్వంత్ (నాని) మద్దెర్ల కిరణ్, గిరి గౌడ్, మాణిక్యం, శ్యామ్, శ్రీనివాస్ గౌడ్ ఉద్యమ కళాకారుల వేదిక అధ్యక్షులు వేదిక డోలక్ యాదగిరి, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ఆదం సంతోష్

సికింద్రాబాద్, విశాలభారతి :



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులందరు దరఖాస్తు చేసుకోవాలని కంటేస్టేడ్ ఎమ్మెల్యే అదం సంతోష్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా అదం సంతోష్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని ఏప్రిల్ 14 వరకు పొడగించినందున, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంతోష్ పిలుపునిచ్చారు. నిరుద్యోగ ఎస్ సి,ఎస్ టి, బిసి, మైనారిటీ ,ఓబిసి, ఈ బీసీ యువత రాజీవ్ యువ వికాసం కింద స్వయం ఉపాధి పొందేందుకు అధికారులందరు ఈ పథకంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అమలు చేయాలని, క్షేత్ర స్థాయి వరకు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు సంతోష్. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకంను నూతనంగా ప్రారంభించిందని, ఈ పథకం కింద అన్ని కార్పొరేషన్ లకు సంబంధించిన మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిందని సంతోష్ తెలిపారు.



# ఓజో ఫౌండేషన్ అధినేతకి పుట్టినరోజు శుభాకాంక్షలు

నేరేడుచర్ల,విశాలభారతి:

హుజూర్నగర్ నియోజకవర్గంలో ఏన్నో మరువలేని సేవలు అందించిన ఓజో ఫౌండేషన్ , పిల్లుట్ల రఘన్నకు, ఓజో సైనికులంతా నేరేడుచర్లలో కేకులు కట్ చేసి ఓజో ఫౌండేషన్ పిల్లుట్ల రఘు అన్న గకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేణు యాదవ్ గంగరాజు యాదవ్ నాగులు నాగు వినయ్ నరేందర్ ఇస్మాయిల్ జోష్ సునీల్ సుధాకర్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
08.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


# గాలివాన ఆవేదనలో అన్నదాతలు

**వాజేడు, విశాలభారతి:**



మండల పరిధి గ్రామాలలో అకాల వర్షం కురవడంతో రైతులకు చేతికొచ్చిన పంట వర్షం కారణంగా నష్టపోయారు. వాజేడు మండలం పరిధి గ్రామాలలో గాలి దుమారం ఉరుములు మెరుపులతో అధిక వర్షం కుర వడంతో ఆరుకాలం కష్టపడి పండించిన పంట ఒక వర్షంతో తడిసి తడిసి ముద్దయిం దని మిర్చి రైతులు కన్నీరు కారుస్తున్నారు. 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో గాలి దుమారం రావడంతో వరి పంట నేల మీద పడిపోవడంతో రైతులు ఆందోళన చెం దుతున్నారు. అదేవిధంగా వేగంగా గాలి ధూమారం రావడంతో పలు వృక్షాలు వి ద్యుత్తు తీగలపై పడటంతో మండల పరిధి గ్రామాల్లో విద్యుత్తు అంతరాయం కలిగింది.



# గుండు మైసమ్మ తల్లి గుడి శంకుస్థాపన

**గరిడేపల్లి, విశాలభారతి:**

కోరికలు తీర్చే కుల దైవం తాతల కాలం నాటి ఇలవేల్పు పెద్ద గుండు మైసమ్మ తల్లి గుడికి శం కుస్థాపన చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామంలో పెద్ద గుండు వారికి చెందిన మైసమ్మ తల్లి గుడి పునర్నిర్మాణానికి పురోహితులు రాయపోలు బాబులు శంకుస్థాపన చేయడం జరిగింది.గ్రామంలో పెద్ద గుండు వారు 80 కుటుంబాలు చందాలు వేసుకొని పది లక్షల రూపాయలతో నూతన గుడి నిర్మిస్తున్నామన్నా రు.ఈ శంకుస్థాపనలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామాంజి గౌడ్, మాజీ సర్పంచ్ గురవమ్మ గురవయ్య యూత్ కాంగ్రెస్ నాయకుడు గుండు నరేష్, సైదులు, గుండు వారి కుటుంబాలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ బిల్డింగ్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ డోర్నకల్

**- శాసనసభ్యులు డాక్టర్ రామ్ చంద్రు నాయక్**

**దంతాలపల్లి, విశాలభారతి:**



మండలంలోని బీరిశెట్టీ గూడెం గ్రామంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామ్ చంద్రు నాయక్ అంగన్వాడీ బిల్డింగ్ ప్రారంభం తో పాటు మహిళలకు కుట్టు మిషన్ ట్రైనింగ్ సర్టిఫికెట్లు, సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ప్ర భుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామ్ చంద్రు నాయక్ ఈ సందర్భంగా మాట్లా డుతూ గర్భిణీలు చిన్న పిల్లల పౌష్టికమైన ఆహారం ఆరోగ్య కోసం అంగన్వాడి సెంటర్ ను మహిళల చైతన్యంలో భాగంగా కుట్టు మిషన్లను, పేద ప్రజలకు ఆరోగ్యం మరియు అత్యవసర ఆధునిక చికిత్స కొరకు ముఖ్య మంత్రి సహాయక నిధుల నుంచి ప్రత్యేక నిధులను ఏర్పాటు చేయడం జరుగుతుం ది తెలియజేశారు. ప్రతిపక్ష నాయకులు అధికారం దాహంతో సోషల్ మీడియాలో ఫేక్ వీడియోలు సృష్టించి ప్రజా ప్రభుత్వం విమర్శలు చేయడం బాధించదగ్గ అంశమని ఇట్టి విషయాన్ని గ్రహించి ప్రతి గ్రామీణ కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా పని చేస్తూ వారు తప్పుడు ప్రచారాలను తిప్పికొడుతూ వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని కా ర్యకర్తలను పిలుపునిచ్చారు.ఈకార్యక్రమం లో పాల్గొన్న తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ & దంతాలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భట్టు నాయక్, ప్రభుత్వ అధికారు లు ఎమ్మార్వో, ఎంపీడీవో మరియు జిల్లా నాయకులు మండల నాయకులు తదితరు లు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపల్లి గ్రామంలో జై బాబు.. జై భీమ్ కార్యక్రమం

**హైదరాబాద్,విశాలభారతి:**




భారతదేశ రాజ్యాంగాన్ని, డాక్టర్ అంబేద్క ర్ నీ కించపరిచే విధంగా బిజెపి ప్రభుత్వం, పార్లమెంట్లో అమిత్ షా తప్పుడు ప్రసంగాన్ని నిరసిస్తూ ఏఐసీసీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లా పట్టణంలో, ప్రతి నియో జకవర్గం, ప్రతి గ్రామంలో జై బాబు, జై భీమ్, జై సంవిధన్ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు రామలింగ రెడ్డి ఆధ్వర్యంలో పోతిరెడ్డిపల్లి గ్రామానికి వచ్చారు. మండల, నియోజకవర్గం నాయకుల్ని డీ బేగరి విష్ణు సాధనంగా ఆహ్వానించి గ్రామ పెద్దలకు, యువకులకు పార్టీ కార్యకర్తలకు నాయకుల కు, బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగం పై చేస్తున్న కుట్రను, అంబేద్కర్ అవమానించే విధానా న్ని, సభ అధ్యక్షులు బేగరి విష్ణు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మల్ల న్న, ఏసు, రవీందర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, హాజీ, తుల్జారం, తుల్జాయ, సాయి ల్, బలరామ్, బాలరాజ్, పరమేష్ మొదలగు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జీఓ నెంబర్ 21ని రద్దు చేయాలి

- కాంట్రాక్టు అధ్యాపకులని రెగ్యులరైజ్ చేయాలి.
- ఔట సి రాష్ట్ర అధ్యక్షుడు డా.ఎ. పరశురాం

**విశాలభారతి,ఓయూ:**

ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 21 జీఓ రద్దు చేయాలని ఔట సి రాష్ట్ర అధ్యక్షుడు డా.ఎ. పరశురాం కోరారు. సోమవారం మధ్యాహ్నం ఔట సి ఆధ్వ ర్యంలో వారు ఓయూ వీసీ ప్రొ. కుమార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గతకొన్ని సంవత్సరాల నుండి రాష్ట్రంలో అన్ని యూ నివర్సిటీ ల్లో కాంట్రాక్టు అధ్యాపకులు పని చేస్తున్నట్టు చెప్పారు. అడ్మినిస్ట్రేటీవ్ పనుల్లో కూడా మా సేవాలు ఉన్నాయని ఇలా జీఓ నెంబర్ 21ని ,మేము తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నట్లు చెప్పారు.మమ్మల్ని మొదటి రెగ్యుల రైజ్ చేసిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఇతర ఆలోచనలు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం కాంట్రాక్టు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**గరిడేపల్లి, విశాలభారతి:**



హెచ్ఎన్ఎస్ బ్రదర్స్ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండలం గారకుంటతండ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయటం జరిగింది.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో ఉపాధి హామీ కూలీలు ఆరోగ్యంగా ఉండటం కోసమే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గుగులోతు నరేందర్ నాయక్,గ్రామఫీల్డ్ అసిస్టెంట్ బొబ్బ వెంకట్ రెడ్డి,కూలీలు వెంకట్రామ నాయక్,బాలు, నాగరాజు,జేత్రామ్, బచ్చలకూ రి మైసలు, చంద్రావు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులు నిర్వహించాలి

- ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి
- టిడబ్ల్యూజెఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భగవాన్ నాయక్

**డోర్నకల్, విశాలభారతి:**



రాష్ట్రంలో పనిచేస్తున్న గిరిజన వర్కింగ్ జర్నలి స్ట్ లకు శిక్షణ తరగతులు నిర్వహించి శిక్షణ పత్రాలు అందచేయాలనీ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజెఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ భగవాన్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ లో కలెక్టర్ గారికి పలు డిమాం డ్లతో కూడిన వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు. గత ప్రభుత్వం దళిత జర్నలిస్ట్, మహిళ జర్న లిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించి, శిక్షణ పత్రాన్ని అందచేశారు. అదే తరహా లో గిరిజన జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించి నేటికీ శిక్షణ తరగతులు నిర్వహించలేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం గిరిజన జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులు నిర్వహించి పత్రాలు అందచేయాలనీ కోరారు. దానితో పాటుగా ఏజెన్సీ ప్రాంతంలో పని చేస్తున్నా వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు కేటాయించా లని కోరారు. రాజీవ్ గాంధీ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకున్న గిరిజన జర్నలి స్టులకు అవకాశం కల్పించాలని కోరారు. గిరిజన జర్నలిస్ట్ ల పిల్లలకు ఏకలవ్య మోడల్ రెసిడెన్సీ పాఠశాల లో ప్రవేశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షు డు లావుడ్యా రాము నాయక్, జిల్లా అధ్యక్షుడు తేజవత్ రవి నాయక్, జిల్లా ప్రధాన కార్యద ర్శి బానోత్ లక్ష్మణ్ నాయక్, జిల్లా కార్యని ర్వాహక అధ్యక్షుడు గుగులోత్ మహేందర్, నాయకులు శ్రీనివాస్ నాయక్,నర్సింహా నాయక్,మోహన్ నాయక్ ,తాటి సుదర్శన్, తిరుపతి నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి బోడ రాజు నాయక్,ఈసం సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల సహకారంతో కూలర్ బహుకరణ

**నర్సింహులపేట, విశాలభారతి:**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశా లలో చదువుకున్న 199293,సం,, 10వ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థు లు వంగపెల్లి ప్రసాద్,దివిల మహేందర్ రాజు,సంకపెల్లి సురేష్ రెడ్డి,కాలసాని ప్రభాకర్ రెడ్డి,కొల్లావజ్జుల రామచంద్ర మూర్తి,యదల్ల సురేందర్ రెడ్డి లు మండల పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యవసరాల సేవలకు గుర్తింపుగా 108 అబులెన్స్ సి బ్బందికి వేసవి కాలం దృష్ట్యా కూలర్ ను బహుకరించారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న మాట్లా డుతూ అడిగిన వెంటనే నాతో కలిసి చదు వుకున్న తోటి మిత్రులు స్పందించి కూలర్ ను అందించడం గర్వంగా ఉందన్నారు.ఆ సేవల్లో 199293 సం,,బ్యాచ్ కు చెందిన బండపల్లి రవి ఉండడం అభినందించ విష యమని పేర్కొన్నారు. అత్యవసర సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.ఈ కార్యక్ర మంలో పదవ తరగతి 9293 సం,,బ్యాచ్ దాసరోజు అనంతచారి,ఎరనాగి వెంకన్న, మల్లం రాములు,కల్లెడ మధు, తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ ధావకణలో ప్రసవాలు

- ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యం అందిస్తున్నాం
- పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గాభవాని

**పినపాక, విశాలభారతి:**

ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందిస్తున్నామని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యశాలు దుర్గాభవాని తెలిపారు. మల్లారం గ్రామానికి చెందిన (కృష్ణవేణి వైఫ్ ఆఫ్ సురేష్) పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కృష్ణవేణి ఆడ శిశువుకు జన్మనిచ్చి నట్లుగా తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. శిశువు 2.5 బరువు ఉంది అని వైద్యురాలు తెలియజేశారు. సర్కారు దవాఖానాలో మెరుగైన వైద్యం, వసతులు ఉన్నాయని, అన్నీ రకాల వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఆశాకార్యకర్తలు, ఏఎన్ఏంలు గ్రామాల వారీగా చెకప్ నుంచి డెలివరీ అయ్యే వరకూ అమ్మఒడి వాహనంలో దవాఖానకు తీసుకెళ్ళి చూయించి అవసరమైన మందులు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఎనిమియా సమస్య రక్తహీనతతో బాధపడే వారికై 180 ఐరన్ మందులు ప్రభుత్వం నుంచి ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. క్రమం తప్పకుండా 180 ఐరన్ మందులు వాడితే రక్త హీ నత తగ్గి బలంగా ఉంటారన్నారు. గర్భిణీలకు ఆసుప త్రిలో వ్యాయామం చేపిస్తున్నామని , దీంతో నార్మల్ డెలివరీలు సులభంగా అవుతుంద ని సూచించారు. మొదటి గంట తల్లిపాలు అమృతంతో సమానంగా భావించి పిల్లలకు పాలు పట్టించాలని, రోగ నిరోధక శక్తి కై ఇవి టీకా మాదిరిగా పని చేస్తాయని గర్భిణుల ను వాటి ప్రాముఖ్యత వివరించారు. హెల్త్ క్యాంపులని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# పాఠశాలకు వంట సామాగ్రి, ఆట వస్తువులు వితరణ

- నేటి బాలలు రేపటి భవిష్యత్ తారలు
- సామాగ్రిని విరాళంగా ఇచ్చిన నక్క శ్రీనివాస్ యాదవ్
- ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ బోధన
- మండల విద్యాధికారి పాండు రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

హయత్ నగర్ గ్రామానికి చెందిన ఎడ్యు కేషన్ మరియు స్పోర్ట్స్ ఫౌండర్ సేవ రత్న నక్క శ్రీనివాస్ యాదవ్ యాచారం మండలంలోని మొండిగౌరెల్లి యూపిఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి వంట సామాగ్రి, క్రీడా వస్తువులు మరియు ప్రతి తరగతి గదికి ట్యూబ్ లైట్లు ఫ్యాన్లు ,కుర్చీలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాల ప్రైవేటు పాఠశాలలకు దీటుగా బోధన చేయాలని ఉపాధ్యాయు లను కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల కు తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు. అనంతరం యాచారం మండల విద్యాధికా రి పాండు రంగారెడ్డి మాట్లాడుతూ మొండి గౌరెల్లి పాఠశాల పూర్తిగా మారిపోయింద ని విద్యార్థులు కూడా చదువులో చాలా మెరుగైయారని ఉపాధ్యాయ బృందాన్ని కొనియాడారు. పాఠశాలలో శాలువాతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు చాంద్ సుల్తానా , బీజేపీ నేతలు మర్రిపల్లి అంజయ్య యాదవ్, తాండ్ర రవీందర్, గ్రామ సెక్రటరీ సత్యనారాయణ, గ్రామ మాజీ ఉప సర్పంచ్ మేకల యాదగిరి రెడ్డి , కుంచారం సందీప్ రెడ్డి, స్కూల్ చైర్మన్ గుర్రం అమృతమ్మ , ఉపాధ్యాయులు శ్రీల త,కళమ్మ, మంజుల, లలిత గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.




# యల్లాపురం పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

- మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య

**పాలకీడు విశాలభారతి:**

యల్లాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బడిబాట కార్యక్రమంలో మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లి దండ్రులను కలిసి, ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న ఉచిత,మరియు నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, మరియు యూనిఫాం,విద్యా పథకాలు, వివిధ పోషకా హార పథకాలు, పరీక్షల అభ్యాసం తదితర అంశాలపై అవగాహన కల్పించడమైంది.ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయి ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం పెరగడం గర్వ కారణంగా ఉన్నది అని అన్నారు. ఈ కార్య క్రమం ద్వారా ఎనిమిది మంది ప్రైవేట్ పాఠ శాలల్లో చదువుతున్న విద్యార్థులను,ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు తల్లిదండ్రులు సుముఖత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ యూసుఫ్,సహ ఉపాధ్యాయులు ధర్మరాజు, ఏఏపిసి చైర్మన్ శ్రీలత, ఏఏపిసి సభ్యులు, గ్రా మస్తులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు,పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



cinema updates



# ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత

టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. అందులోనూ తెలుగమ్మాయిల కొరత అయితే ఇంకా ఎక్కువగా ఉంది. కెరీర్ ఆరంభంలో షార్ట్ ఫిల్మ్స్ లో నటించిన ప్రియాంక జవాల్కర్ తర్వాత సినీ ఇండస్ట్రీలోకి వచ్చి మెల్లిగా హీరోయిన్ గా మారింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ట్యాక్సీ వాలా సినిమాతో ప్రియాంక హీరోయిన్ గా మారిన విషయం తెలిసిందే.ఆ తర్వాత కిరణ్ అబ్బవరం హీరోగా వచ్చిన SR కల్యాణ మండపంతో మరో హిట్ ను అందుకున్న ప్రియాంక రీసెంట్ గానే మ్యాడ్ స్క్వేర్ సినిమాలో ఓ కీలక పాత్ర చేసింది. మ్యాడ్ స్క్వేర్ సక్సెస్ అయినందుకు తన ఆనందాన్ని షేర్ చేసుకుంటూ మీడియాతో మాట్లాడిన ప్రియాంక తను చేసిన మొదటి సినిమా గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించింది. చదువు అయిపోయిన తర్వాత నుంచే ప్రియాంక షార్ట్ ఫిల్మ్స్ చేస్తూ ఏదైనా సినిమా ఛాన్స్ వస్తుందేమోనని ట్రై చేస్తూనే ఉంది. ఇంట్లో వాళ్లకు ఆ విషయం తెలిసి కూడా తనకు నచ్చింది చేసుకుంటుందిలే అని ఏమనకుండా వదిలేశారు. మొత్తానికి విజయ్ దేవరకొండతో ట్యాక్సీవాలా సినిమాలో అవకాశం వచ్చింది. సినిమా సెట్స్ పైకి వెళ్లి షూటింగ్ కూడా మొదలైందట.అయినా ప్రియాంక ఆ విషయాన్ని ఎవరికీ చెప్పలేదని రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. సినిమా షూటింగ్ మొదలై వారం రోజులు గడిచాక అప్పుడు అసలు విషయాన్ని ఇంట్లో చెప్పిందట. గీతా ఆర్ట్స్ పెద్ద బ్యానర్ కావడంతో పాటూ, తాను ఇప్పటివరకు ఎలాంటి సినిమాలు చేసింది లేదు. ఇదే మొదటి సినిమా అనే రీజన్ తో తనను ఉంచుతారో తీసేస్తారో అనే భయంతో ప్రియాంక ఛాన్స్ వచ్చినప్పటికీ ముందుగా ఎవరికీ చెప్పలేదట.అన్నీ కార్యక్రమాలు పూర్తి చేసుకుని సినిమా సెట్స్ పైకి వెళ్లి వారం రోజులయ్యాక ఇక సినిమాలో హీరోయిన్ తానే అని తనకు అనిపించిన తర్వాతే ప్రియాంక ఇంట్లో అసలు విషయాన్ని చెప్పిందట. విషయం తెలియగానే తన తల్లిదండ్రులు ఎంతో సంతోషంగా ఫీలయ్యారని, ఆ తర్వాత అందరికీ చెప్పానని ప్రియాంక చెప్పకొచ్చింది. అయితే ప్రియాంక భయంలో అర్థముంది. చిన్న పెద్ద సినిమాలతో సంబంధం లేకుండా ఆ సినిమాల్లో హీరోయిన్ గా ఒకరిని అనౌన్స్ చేసి తర్వాత మరొకరితో సెట్స్ పైకి వెళ్లడం ఇంసట్రీలో చాలా కామన్. అమ్మడు ఆ భయంతోనే అసలు విషయాన్ని ఎవరికీ చెప్పకుండా క్లారిటీ వచ్చాకే అందరికీ చెప్పింది.



# సింహం డిసైడ్ అయ్యేది అప్పుడే!

నటసింహ బాలకృష్ణ పుల్ స్వింగ్ లో ఉన్న సంగతి తెలిసిందే. వరుస విజయాలతో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే వరుసగా నాలుగు విజయాలు పడ్డాయి. దీంతో బాలయ్య మనసు డబుల్ హ్యాట్రిక్ కోరుకుంటుంది. ప్రస్తుతం `అఖండ-2` సెట్స్ లో ఉంది. భారీ అంచనాల మధ్య తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాతో బాలయ్య పాన్ ఇండియా స్టార్ గా మారడం పై అభిమానులు చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. బాలయ్య సైతం రెట్టించిన నమ్మకంతో ఉన్నారు. ఈ సినిమా విజయంతో బాలయ్యకు వరుసగా ఐదవ హిట్ పడినట్లే. ఈ నేపథ్యంలో తదుపరి సినిమా డైరెక్టర్ విషయంలో అంతే ఆచితూచి వ్యవహరించాల్సి ఉంటుంది. ఇప్పటికే బాలయ్యకు చాలా మంది కథలు చెప్పి క్యూలో ఉన్నారు. కానీ ఇంకా ఎవర్నీ ఫైనల్ చేయాలేదు. ఈ లిస్ట్ లో ప్రముఖంగా ఇద్దరు దర్శకుల పేర్లు వినిపిస్తుంది. వారే హరీష్ శంకర్, గోపీచంద్ మలినేని. ఇద్దరు స్టోరీలు చెప్పి రెడీగా ఉన్నారు. వీళ్లిద్దరిలో బాలయ్య ఎవరికి డేట్లు ఇస్తారు? అన్నది `అఖండ2` తర్వాత గానీ క్లారిటీ రాదు. మరి హరీష్...గోపీల్లో బాలయ్య ఛాయిస్ ఎవరు అవుతారు? అంటే ఇప్పడే చెప్పలేం. కానీ సక్సస్ పరంగా చూస్తే హరీష్ గోపీచంద్ కంటే వెనుకబడే ఉన్నాడు. హరీష్ శంకర్ సినిమాలు హైప్ తప్ప సక్సస్ అవ్వడం లేదు.నిర్మాతకు నష్టాలే తప్ప లాభాలు రావడం లేదు. అతడితో పోలిక చేస్తే గోపీచంద్ మలినేని ట్రాక్ రికార్డు బాగుంది. అందులోనూ బాలయ్యను ఎలా చూపించాలో గోపీకి బాగా ఐడియా కూడా ఉంది. ఇద్దరి కాంబి నేషన్ లో ఇప్పటికే సినిమాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బాలయ్య గోపీచంద్ కే ఛాన్స్ ఇస్తాడని ఓ సెక్షన్ ఆడియన్స్ గెస్ చేస్తున్నారు. దీనిపై పూర్తి క్లారిటీ వచ్చేది `అఖండ-2` రిలీజ్ తర్వాతే. అప్పటి వరకూ వెయిటింగ్ తప్పదు.

# త్రివిక్రమ్ ఇంట్లో ప్రదీప్ ఫ్యాన్స్...!



యాంకర్ ప్రదీప్ బుల్లితెర మీద స్టార్ ఇమేజ్ తెచ్చుకున్నాడు. అదేంటో ప్రదీప్ యాంకరింగ్ చేస్తున్నాడు అంటే అది ఏ షో అయినా సూపర్ హిట్ అయ్యేది. యాంకర్ గా తన క్రేజ్ ని కొనసాగిస్తూ వచ్చిన ప్రదీప్ సిల్వర్ స్క్రీన్ పై కూడా సత్తా చాటాలని ఫిక్స్ అయ్యాడు. ఈ క్రమంలో హీరోగా 30 రోజుల్లో ప్రేమించడం ఎలా సినిమా చేశాడు. ఆ సినిమా సక్సెస్ అయ్యింది. కొద్దిగా గ్యాప్ ఇచ్చి మళ్లీ ఇప్పడు అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయితో వస్తున్నాడు. ఈ సినిమా మరో నాలుగు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో ప్రదీప్ చాలా యాక్టివ్ గా పాల్గొంటున్నాడు. ఐతే ప్రదీప్ స్మాల్ స్క్రీన్ పై బిజీ అవ్వకముందు సినిమాల్లో చిన్న చిన్న రోల్స్ చేశాడు. అందులో త్రివిక్రమ్ డైరెక్షన్ లో వచ్చిన జులాయి, అత్తారింటికి దారేది ఉన్నాయి. అత్తారింటికి దారేది సినిమాలో ప్రదీప్ కి అసలు డైలాగ్స్ ఉండవు. ఆ సినిమా చూసిన త్రివిక్రం ఫ్యామిలీ మెంబర్స్ ఆ అబ్బాయి మంచిగా మాట్లాడతాడు అతనికి డైలాగ్స్ ఎందుకు ఇవ్వలేదని అడిగారట. ఆ విషయాన్ని త్రివిక్రమ్ తనకు చెప్పారని ప్రదీప్ వెల్లడించాడు. త్రివిక్రమ్ తన సినిమాలో ఒక మంచి రోల్ అది నీకు పర్ఫెక్ట్ అనిపిస్తే కచ్చితంగా ఇస్తానని అన్నారట. ఐతే అలాంటి ఒక మంచి ఛాన్స్ వస్తే తప్పకుండా చేస్తా అని చెప్పకొచ్చాడు ప్రదీప్. ప్రదీప్ ప్రతి ఇంట్లో మనిషి అనుకుంటారు. ఎందుకంటే రోజు మొత్తం మీద ఏదో ఒక షోలో ఎలానో ఒకలా ఇంట్లో ఒక మెంబర్ లా వారిని అలరిస్తుంటాడు. అందుకే ప్రదీప్ కి ఫ్యామిలీ ఫాలోయింగ్ ఎక్కువ. ఐతే అదే తన మొదటి సినిమా సక్సెస్ కు కారణమైంది. ఇక ఇప్పుడు తన సెకండ్ అటెంప్ట్ గా అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి చేస్తున్నాడు. ఈ సినిమాలో ప్రదీప్ సరసన దీపిక పిల్లి హీరోయిన్ గా నటించింది. సినిమా కోసం అమ్మడు చాలా కష్టపడినట్టే ఉంది. సినిమాలో తన పాత్ర చాలా ట్రడిషనల్ గా అనిపిస్తున్నా పాటల్లో ఒక రేంజ్ లో రెచ్చిపోయినట్టు ఉంది. ప్రదీప్ తో పాటు దీపిక కూడా స్మాల్ స్క్రీన్ పై అలరించింది. మరి వీరి బుల్లితెర ఫ్యాన్స్ ఈ ఇద్దరు కలిసి చేసిన ఈ సినిమాను సక్సెస్ చేస్తారేమో చూడాలి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.